## నేడు అయ్యప్ప విగ్రహ పునఃప్రతిష్ఠ వేడుకలు

**–శబరిమల ప్రధానతంత్రి బ్రహ్మశ్రీ కంఠారు రాజీస్వామిచే విగ్రహ పునఃప్రతిష్ఠ**

**నందిగామ, మార్చి 25, ప్రభాతవార్త:**

నందిగామ మండలంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప దేవాలయంలో 26వ తేదీ బుధవారం ఉదయం శబరిమల ప్రధాన తంత్రి బ్రహ్మశ్రీ కంఠారు రాజీస్వామి దివ్య కరకమలములచే అయ్యప్ప స్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ వేడుకలు వైభవోపేతంగా జరగనున్నట్లు, ఈ వేడుకలకు భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నందిగామ అయ్యప్ప భక్తసమాజం, ఆలయ కమిటీ అధ్యక్షులు జిల్లెల్ల బాల్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. గురుస్వామి శ్రీశ్రీశ్రీ గిరీషన్ నాయర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈమహోత్సవాలకు పలువురు రాజకీయ ప్రముఖులు, అధికారులు, పారిశ్రామికవేత్తలు, అయ్యప్ప భక్తకోటి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

## బండి సంజయ్‌పై పోలీసుస్టేషన్‌లో బిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు




ఎస్ఐ అనితకు ఫిర్యాదు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**ధారూరు, మార్చి 25, ప్రభాతవార్త:**

బిఆర్ఎస్‌పార్టీ అధినేత, సిఎం కెసిఆర్ దొంగనోట్లు ముద్రించి ఎన్నికల్లో పంచాడంటూ కేంద్రం మంత్రి బండి సంజయ్ చేసినవ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ అనితకు ఫిర్యాదుచేశారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ, కేంద్రమంత్రిగా బాధ్యతా యుతమైన పదవిలో ఉన్న బండి సంజయ్ ఆదివారం బిజెపి ఆఫీసులో మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమసారథి కెసిఆర్ ను ఉద్దేశించి బీదర్‌లో దొంగనోట్లు ప్రింటింగ్‌చేసే మిషన్ ఉందంటూ చేసిన ఆరోపణలు ప్రజలమధ్య వైషమ్యాలుపెంచేలా ఉన్నాయన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రాములు, దేవేందర్, జైపాల్‌రెడ్డి, వెంకటయ్య, శశాంక్, రేహమతుల్లఖాన్, మహేష్, శశిధర్‌రెడ్డి, చెన్నయ్యగౌడ్, రాంపూర్ రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీటి పైపులైన్‌కు రక్షణచర్యలు



వంతెన వద్ద పనులను పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

**ఘట్‌కేసర్, మార్చి 25, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వేవంతెన పనులలో భాగంగా మిషన్‌భగీరథ నీటి పైపులైన్ రోడ్డుకు అడ్డంగా రావడంతో పైపులైన్‌కు రక్షణచర్యలు తీసుకుంటున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావనిజంగయ్యయాదవ్ ఈవిషయమై మిషన్‌భగీరథ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఎంబి ఈఈ నర్సింహులు, ఆర్అండ్‌బి ఈఈ శ్రీనివాస్‌మూర్తిలు చేరుకొని గురుకుల్ వైపు రోడ్డుకు అడ్డుగావస్తున్న నీటి పైపులైన్‌చుట్టూ కాంక్రీట్‌తో నిర్మాణంచేసి దానిపై రోడ్డు వేసేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కడుపోల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, మాజీవార్డుసభ్యులు బర్ల దేవేందర్, డిసిసికార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, మున్సిపల్ ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజు, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు బొక్క సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు



మున్సిపల్‌కార్యాలయం వద్ద అక్రమనిర్మాణాలను కూల్చివేస్తున్న రెవెన్యూ అధికారులు

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 25, ప్రభాతవార్త:**

పోచారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వేనెంబరు 35లో స్థలాన్ని కబ్జాచేసి నిర్మించిన కట్టడాలను మంగళవారం తెల్లవారుజామున రెవెన్యూ అధికారులు జెసిబి యంత్రం సహాయంతో కూల్చివేశారు. మండల తహసీల్దార్ ఆదేశాల మేరకు డిప్యూటీ తహసీల్దార్ రాజేందర్ ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు మధ్యన అక్రమనిర్మాణాలను కూల్చివేసినట్లు తెలిపారు. అక్రమనిర్మాణాలను ఇటీవల అధికారులు తొలగించేందుకు యత్నించగా స్థానికులు అడ్డుపడటంతో తిరిగి గట్టి పోలీస్ బందోబస్తుతో కూల్చివేతకు పూనుకున్నట్లు అధికారులు తెలిపారు. దాదాపు వెయ్యిగజాల ప్రభుత్వస్థలంలో నిర్మాణాలు చేపట్టగా కూల్చివేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ సాయిరాం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అకాల వర్షం.. అపార నష్టం



పంటనష్టాన్ని పరిశీలిస్తున్న ఉద్యానవనశాఖ అధికారులు

**దుద్యాల్, మార్చి 25, ప్రభాతవార్త:**

దుద్యాల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న వడగళ్ల వర్షాలకు దెబ్బతిన్నటువంటి మామిడి మరియు రైతుల ు వ్యవసాయం మరియు ఆర్టికల్చర్ అధికారులు చైత్ర పర్యటనలో భాగంగా పొలాలు పరిశీలించారు ఈ సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని చిల్మల్ మైలారం గ్రామం, దుద్యాల, హస్నాబాద్, ఆలేడు, కుదురుమళ్ళ తదితర గ్రామాల్లో దెబ్బతిన్నటువంటి పంటలు అధికారులు పరిశీలించారు. దెబ్బతిన్న పంటల వివరాలు అధికారులు నమోదు చేసుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి సురేంద్రనాథ్, ఏఈఓ భావన, ఫీల్డ్ ఆఫీసర్ మహేష్ కుమార్‌లు పాల్గొన్నారు.

# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## కోట్లు మింగేసిన శివసాగర్

**-ప్రాజెక్టుకు 20 ఏళ్ల గ్రహణం**
**-మరమ్మతుకు నోచని గండి**
**-వెయ్యి ఎకరాల ప్రాజెక్టును పూర్తిచేయని పాలకులు**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి:**

"సాగునీటిపారుదల రంగానికి 23,373 కోట్లు.. జైపాల్‌రెడ్డి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి రూ.266.65 కోట్ల కేటాయింపు".. ఇవీ ఈబడ్జెట్ లోని విశేషాలు. అంకెల్లో బాగానే కనిపిస్తుంటాయి. కానీ తమ తలరాతను మాత్రం మార్చడం లేదని వికారాబాద్ జిల్లా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచీ నీటిపారుదల రంగాన్ని విస్మరిస్తున్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన తర్వాత కూడా కొన్ని జిల్లాలనే భారీగా నిధులు కేటాయించారు. రాష్ట్ర ఆవిర్భావం కొత్తలో మిషన్ కాకతీయకు నిధులుకేటాయించారు. చెర్వులపూడిక తీత, మరమ్మతులు చేపట్టారు. ఇదొక్కటే జిల్లా రైతులకు ఊరటనిచ్చే అంశం. మలిదఫా పూర్తిగా విస్మరించారు. 11ఏళ్ల ప్రత్యేకరాష్ట్రంలో ఒక్కమధ్య తరహా, చిన్నతరహా ప్రాజెక్టు కట్టలేదు. కోటపల్లి, లఖ్నాపూర్, జుంటుపల్లి, శివసాగర్ ప్రాజెక్టుల పేర్లు ప్రతి బడ్జెట్‌లో ప్రస్తావించడం పరిపాటిగా మారింది. ఇప్పటివరకు చిల్లిగవ్వకూడా వెచ్చించలేదని అధికారుల గణాంకాలు చెబుతున్నాయి.

తెలంగాణ వచ్చిన తర్వాత ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, సిద్ధిపేట, సిరిసిల్ల ప్రాంతాల్లో పలుపథకాలు పూర్తిచేశారు. పాలమూరు జిల్లా భూములనూ సస్యశ్యామలంచేసిన పాలకులు వికారాబాద్ జిల్లాను ఎడారిగా మార్చారని మండిపడుతున్నారు. ప్రశ్నించే ప్రజాప్రతినిధులు లేకపోవడం, పాలకులను నిలదీసేంత చైతన్యం ప్రజల్లో లేకపోవడంవల్ల అన్యాయంజరిగిందని మేధావులు అంటున్నారు. కేవలం వెయ్యి ఎకరాల ఆయకట్టు కోసం నిర్మిస్తున్న శివసాగర్ ప్రాజెక్టు పాలకుల పనితీరుకు అద్దంపడుతున్నది. 20ఏళ్లుగా ప్రాజెక్టు పనులు ఎక్కడిగొంగళి అక్కడేచందంలామారాయి. తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్లో యాలాల వద్ద శివసాగర్ ప్రాజెక్టు తలపెట్టారు. శంకుస్థాపన వేసినప్పటి నుంచి అనేక అడ్డంకులు వచ్చాయి. 2005 ఆగస్టు14న వైయస్ రాజశేఖరరెడ్డి శంకుస్థాపనచేశారు. ఆరునెలలకే పనులు ఆగిపోయాయి. అప్పట్లో రూ.5కోట్ల అంచనాలు రూపొందించారు. ఆనకట్ట, తూముల నిర్మాణానికి రూ.4 కోట్లు ఖర్చుచేశారు. పెరిగిన వ్యయం కారణంగా కాంట్రాక్టర్ చేతులెత్తేశాడు. రెండోదఫాపనులు నాసిరకంగా చేపట్టారు. ప్రాజెక్టు అలుగు భారీ వరదకు కొట్టుకుపోయింది. ప్రభుత్వాలు మారినా ప్రాజెక్టు దశమారలేదు. తూముకుపడిన గండి పూడ్చలేకపోయారు. ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్న శివసాగర్



అసంపూర్తిగా ఉన్న శివసాగర్ ప్రాజెక్టు దృశ్యాలు

వెక్కిరిస్తోంది. పనులు పూర్తిచేస్తామనే మంత్రులు, ఎమ్మెల్యేలవాగ్దానాలు రైతులకు విసుగు తెప్పిస్తున్నాయి. ప్రసు_త అంచనాల ప్రకారం రూ.30 కోట్లు అవసరమని చెబుతున్నారు. రెండు కాల్వల నిర్మాణం, భూసేకరణ పూర్తిచేసి రైతులకు నీరు అందించవచ్చని అంటున్నారు. ముందుగా ప్రాజెక్టు కింద 2వేల ఎకరాలు తడపాలని ప్రతిపాదించారు. కానీ సాంకేతిక నిపుణులు వెయ్యి ఎకరాలకే పరిమితంచేశారు. రెండుగ్రామాలు నీట మునిగిపోయే ప్రమాదం ఉందని గుర్తించి ఆయకట్టు కుదించారు. యాలాల, విశ్వనాథపురం, గోరేపల్లి, గోవిందరావుపేట, సంగెంఖుర్దు, హాజీపూర్, కిష్టాపూర్, బెన్నూరు గ్రామాలు ప్రాజెక్టు కిందకువస్తాయి. ఆనకట్ట మరమ్మతు, తూము, అలుగులు, కుడి ఎడమ కాల్వలు నిర్మించి ఉపయోగంలోకితీసుకురావాలని సూచిస్తున్నారు.

**దివ్యాదేవరాజన్ చిరు ప్రయత్నం...**

జిల్లా ఏర్పడిన తర్వాత కలెక్టర్ దివ్యదేవరాజన్ శివసాగర్‌పై దృష్టిసారించారు. ప్రాజెక్టుచరిత్ర తెలుసుకున్న ఆమె కాల్వలనిర్మాణం కోసం భూసేకరణ ప్రక్రియ చేపట్టారు. యాలాల, విశ్వనాథపురం గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించారు. భూములు కోల్పోయినవారికి ఆమోదయోగ్యమైన పరిహారం ఇస్తామన్నారు. అప్పట్లో ఎకరాకు రూ. 4నుంచి5లక్షల వరకు చెల్లించాలని నిర్ణయించారు. ప్రాజెక్టుకోసం 280ఎకరాలు సేకరించారు. కాల్వల నిర్మాణానికి 34ఎకరాలు సేకరించాలి. బోర్లు, బావులు, షెడ్లు కోల్పోయినరైతులకూ పరిహారంచెల్లిస్తామన్నారు. ఆమె బదిలీపై వెళ్లిపోయిన తర్వాత ప్రాజెక్టు ముందుకుసాగడంలేదు.

## ప్రభుత్వ అనుమతులతోనే పనులు

**–ఆక్రమణలు అవాస్తవం**

**ఘట్‌కేసర్, మార్చి 25, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ గట్టుమైసమ్మగుట్ట వద్ద అన్ని ప్రభుత్వ అనుమతులతోనే వెంచర్ అభివృద్ధి చేస్తున్నామని నిషిజ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ యాజమాన్య సంస్థ ఒక ప్రకటనలో తెలియజేసింది. ఘట్‌కేసర్ రెవెన్యూ పరిధిలోని 543/3 నుంచి 543/9లో హెచ్ఎండిఏ, రెరా అనుమతులతోనే వెంచర్ చేస్తున్నామని, మైనింగ్, బ్లాస్టింగ్ అనుమతులు సైతం పొందామని తెలిపారు. తమసంస్థ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునేందుకు ఎలాంటి ప్రయత్నం చేయలేదని, కొందరు చేస్తున్న ఆరోపణలు, ఫిర్యాదుల్లో వాస్తవం లేదని వారు వివరణ ఇచ్చారు. వెంచర్‌కు తూర్పు భాగంలో ఉన్న గట్టుమైసమ్మ అమ్మవారి దేవాయానికి సంబంధించిన స్థలం వదిలిపెట్టి గోడ నిర్మాణం చేశామని తమ సంస్థ ప్రతిష్ఠకు భంగం కల్గిస్తే పరువునష్టం దావా వేస్తామని స్పష్టం చేశారు.

## కొండపోచమ్మసాగర్ డ్యాం నీటివిడుదల

**-మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్**



నీటిని విడుదల చేసిన ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్

**శామీర్‌పేట, మార్చి 25, ప్రభాతవార్త:**

కొండపోచమ్మసాగర్‌డ్యాంనీటిని కాలువద్వారా మూడుచింతలపల్లి మండలంలోని వివిధగ్రామాలకు నీరుసరఫరా చేయటానికి రైతులకోరికమేరకు వ్యవసాయపంటల సాగుకోసం సంబంధిత అధికారులు, అధికారపార్టీ నాయకులు పాల్గొని నీటిని విడుదలచేశారు. మంగళవారం మూడుచింతలపల్లి మండలం లోని నారాయణపూర్‌గ్రామ రైతుల కోసం ముందుగా మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్ పాల్గొని ఆనీటిని విడుదలచేశారు. మూడుచింతపల్లిమండల రైతులు పంటలకు నీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొండపోచమ్మ సాగర్‌డ్యాం నుంచి నీటిని పంటలకోసం అందించాలని సంబంధిత అధికారులతో మాట్లాడాలని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలు యాదవ్, మాజీ వైస్‌ఎంపిపి ఎం. శ్రీనివాస్‌రెడ్డి, పలువురు నాయకులు కోరటం జరిగిందన్నారు. దీనికి తోటకూర వజ్రేశ్‌యాదవ్ సంబంధిత అధికారులతో మాట్లాడి మూడుచింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు నీటిని విడుదలచేయటానికి శ్రీకారం చుట్టటం పట్ల రైతులతో పాటు మండలనాయకులు హర్షం వ్యక్తంచేశారు. పంటలకు నీరు అందిస్తున్నట్లు సమాచారం అందటంతో మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్ పాల్గొన్నారు. త్వరలో మండలంలోని అన్నిగ్రామాల చెరువులకు నీరు అందనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వారితోపాటుమండలకాంగ్రెస్‌నాయకులు బి.జగన్నాధం, జి.భస్వారెడ్డి, డి.వెంకటేశ, బాలనర్సింహ్మా, దామోదర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ఇంటిపన్ను వసూళ్లలో మున్సిపల్ కమిషనర్ నియంతృత్వం?

**-కలెక్టర్‌కు చెప్పినా జంకనని హుంకరింపులు**
**-దళితులమైనందుకే మా ఇంటికి తాళం వేసారంటున్న బాధితులు**
**-మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్**



ఎలాంటి నోటీసులేకుండా ఓ ఇంటికి తాళం



ఎక్కడి చెత్త అక్కడే ఉందని ప్రశ్నించిన స్థానికులు

**మొయినాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:**

మొయినాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ తీరు చూస్తే నేనేరాజు నేనేమంత్రి అనే తీరును, కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది, కొత్తగా ఏర్పడిన మొయినాబాద్ మున్సిపాలిటికి నేనే నియంతననే ఆయన ప్రవర్తన, మాటతీరుచూస్తే ఆయన పబ్లిక్‌తో మాట్లాడే వ్యవహారశైలీ అలానే ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మున్సిపాల్ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న ఖాజామోహినోద్దీన్ వచ్చినప్పటినుండి మున్సిపాలిటీలో ఏకాలనీల్లో ప్రజలకుకావాల్సిన నిత్యం వాటర్ లాంటి సమస్యలను, మరిచి కాలనీల్లో మురికిని పరిశీలించకుండా వస్తూనే కేవలం టాక్స్‌లు వసూళ్ళపైపడి ఇష్టారాజ్యాంగా ప్రతి ఇంటికి వెళ్లి టాక్స్‌లు పెండింగ్ ఉన్నాయి, ఎలాంటి నోటీసు, ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, వెంటనే కట్టాలి లేదంటే ఇంటికితాళంవేస్తామని బెదిరిస్తున్నారు. ప్రాధేయపడుతున్నా కనికరించకుండా, వారిపై నోటిదురుసుతో మాట్లాడుతున్న సంఘటన మొయినాబాద్ మున్సిపాలిటీలోని ఎన్కేపల్లిలో చోటుచేసుకుంది. అవగాహనలేని అక్కడి ప్రజలకు మున్సిపల్ రూల్స్ తెలియవు, వారిపై దాష్టికంగా ఎలాంటి ముందస్తు నోటీస్ ఇవ్వకుండా మంగళవారం డైరెక్టుగావచ్చి వారి ఇంటికి తాళంవేసారు. కంగుతిన్న ఆ ఇంటివారు, ఇదేంటి ఏమిజరుగుతుందని అడుగుతుంటే మీ ఇంటిటాక్స్ పెండింగ్ ఉందని, మీ ఇంటికి తాళంవేస్తున్నామని దురుసుగా కోపంగా చెప్పడంతో వారు మాకు తెలియదు, మాకు ఎలాంటి నోటీసు ముట్టలేదని, రెండు రోజులు సమయం ఇవ్వండి కట్టేస్తామని ప్రాధేయపడినా వినకుండా తాళంవేస్తుంటే, వారు ప్రాధేయపడుతున్నా, నేను ఎవరో మీకుతెలుసా, నేను గెజిటెడ్ ఆఫీసర్‌ను, నేను గ్రీన్ పెన్నుతో సంతకం పెడతా, నేను అనుకుంటే మిమ్మల్ని జైల్లో వేయించి, బయటికి రాకుండా చేస్తా, నేను నీకు తాళం తీయ్యలంటే, కలెక్టర్‌నుండి లెటర్‌తీసుకురా, అంటూ బెదిరించారు. వారు కలెక్టర్‌నుకలిసేందుకు సమయం ఇవ్వమనికోరగా, నేను ఎవరిమాట వినను కలెక్టర్ చెప్పినా జంకను మీకు ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా, ఇంటి టాక్స్ వసూలు చేస్తా. నేను ఏంటో మీకు తెలియదు. నీకు దిక్కున్నచోటుకు వెళ్లిచెప్పుకో అని అరుస్తున్న కమిషనర్ ఖాజామోహినోద్ధిన్‌ను చూసి చుట్టుపక్కలవారంతా రెండు రోజులు సమయం అడుగుతున్నారు. ఇవ్వండి అంటున్నా, ఎవరినీ లెక్కచేయ లేదు. తక్షణమే ప్రజలతో మాట్లాడే తీరుపై పైఅధికారులు చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ ఖాజా మోహినోద్ధిన్...**

ఎన్కేపల్లి గ్రామంలో ఇంటిటాక్స్ గత 3సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంది. వారు గ్రామపంచాయితీలో వీలుచూసుకొని ఇంటిపన్నులు చెల్లించేవారు, మున్సిపల్‌లో రూల్ ఇంటి పన్ను ఎప్పటికప్పుడు చెల్లించాల్సి ఉంటుంది. ఇంటిపన్ను కట్టనందున వారింటికి తాళంవేసాము. వారు రెండురోజులు సమయం ఇవ్వమని కోరిన కొద్దిసేపటికి వారికి తిరిగి తాళం చెవి ఇచ్చానని తెలిపారు. మున్సిపల్‌లో ఇంటిటాక్స్‌కి నోటీసులు ఇవ్వరని ఇంటిపన్ను చెల్లించకపోతే డైరెక్టుగానే వెళ్లి ఇంటికి తాళాలువేస్తారన్నారు.

## పార్కు స్థలాన్ని వదిలేది లేదు

**-బృందావన్ కాలనీ అసోసియేషన్ సభ్యులు**

**శంషాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:**

శంషాబాద్ పట్టణంలోని బృందావన్ కాలనీలో పార్కు స్థలాన్ని కబ్జా చేస్తున్న వారిని వదిలేది లేదని ఈ కేసు పై న్యాయాన్ని పొందేందుకు తాము సుప్రీంకోర్టు వరకైనా వెళ్తామని కాలనీ సంక్షేమసంఘం సభ్యులు గొరిగే శివగౌడ్, శ్రీకాంత్, శేఖర్‌గౌడ్ తెలిపారు. కాలనీలో పార్కుకోసం వదిలిన స్థలాన్ని కొందరువ్యక్తులు కబ్జాచేయడానికి ప్రయత్నిస్తున్నారని దానిని అడ్డుకోవడానికి తాము న్యాయపోరాటం చేస్తున్నామని వారువివరించారు. మంగళవారం ఏర్పాటుచేసినవిలేకరులసమావేశంలో వారుమాట్లాడుతూ పార్కుస్థలాలనుకాపాడుకోవడానికి తామందరం కలిసికట్టుగా న్యాయం కోసం పోరాడుతామని అన్నారు. అవసరమైతే దీనిపై సుప్రీంకోర్టు వరకైనా వెళ్లడానికి తమ అసోసియేషన్ సిద్ధంగా ఉన్నదని వారు స్పష్టంచేశారు.

## గిరిజన మహిళ వీరంగం..!



పోలీస్ స్టేషన్ ముందు గిరిజన మహిళ గొడవ పడుతున్న దృశ్యం

**నందిగామ, మార్చి 25, ప్రభాతవార్త:**

నందిగామ మండల పరిధిలోని బండగుంట తాండకు చెందిన ఓగిరిజన మహిళ పోలీస్‌స్టేషన్ వద్ద మంగళవారం మధ్యాహ్నం వీరంగం సృష్టించింది. తనభర్త గోపినాయక్ జీతం డబ్బులు ఇవ్వనిదే ఇక్కడినుండి కదలనివ్వనని సెప్టిక్ ట్యాంకర్ యజమానిని పోలీస్‌స్టేషన్ ఎదురుగా గల్లబట్టి కొడుతున్న సన్నివేశంచూసి అక్కడి జనం అవాక్కయ్యారు. ఒకదశలో స్టేషన్లో పరుష పదజాలాలతో సెప్టిక్ ట్యాంకర్ యజమానిని దూషిస్తూ హల్చల్‌సృష్టించి విధులకు ఆటంకం కలిగించింది. గిరిజనమహిళ వీరంగాన్ని నిలుపుదల చేయడానికి మహిళా పోలీస్‌సిబ్బందికి, తలప్రాణంతోకకొచ్చినట్లు అయింది. చివరకు ఎస్సై దేవరాజ్ సెప్టిక్ ట్యాంకర్ యజమాని నుండి జీతం డబ్బులు ఇప్పించి గిరిజన మహిళను మందలించి పంపారు.

## సుధాకర్ హత్య కేసులో నిందితుల రిమాండ్

**కందుకూరు, మార్చి 25, ప్రభాతవార్త:**

మండలపరిధిలోని సరస్వతిగూడగ్రామానికి చెందిన సుధాకర్ హత్యకు కారకులుగా గుర్తించిన నిదితులు యం.శేఖర్, యం.వినయ్‌లను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ సీతారాం తెలిపారు. సిఐ కథనం ప్రకారం మండలపరిధిలోని సరస్వతిగూడగ్రామానికి చెందిన మొలగాసి సుధాకర్‌కు అదే గ్రామానికి చెందిన మాదరమోని కుంటుంబానికి చెందిన శమంత, శేఖర్, వినయ్‌ల మధ్య వివాదం చోటుచేసుకుంది. ఈక్రమంలో సుధాకర్‌పైన కక్ష పెంచుకున్న శేఖర్, వినయ్‌లు సుధాకర్ కదలికలను కనిపెట్టి ఈనెల 22వ తేదీ సాయంత్రం లేమూరుగ్రామం పరిధిలో సుధాకర్ ప్రయాణిస్తున్న మోటారుసైకిల్‌ను అడ్డగించి విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. ఈ సమయంలో సుధాకర్‌పై జరుగుతున్న దాడిని అడ్డుకోబోయిన అతని తల్లి వసంతపైన సహితం నిందితులు దాడికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన సుధాకర్‌ను చికిత్స నిమిత్తం అసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ 23 వతేదీనాడు మృతిచెందాడు. మృతుడి సోదరుని ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసుకున్న కందుకూరు పోలీసులు వివిధ కోణాలలో దర్యాప్తు చేపట్టి హత్యకు కారకులైన మాదరమోని శేఖర్(33), అతని సోదరుడు మాదరమోని వినయ్(27)లను అరెస్టుచేసి మంగళవారం మహేశ్వరం కోర్డులో హాజరుపర్చగా కోర్టు నిందితులకు రిమాండ్ విధించినట్లు సిఐ సీతారాం తెలిపారు.

## మరణంలో వీడని స్నేహ బంధం..

**–రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి**

**వికారాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:**

చిన్ననాటి నుంచి ఒకరినివిడిచి ఒకరు ఉండలేకపోయేవారు. పెద్దయ్యాక సైతం వారిస్నేహం విడదీయరానిబంధంగా ఆ ఇద్దరుస్నేహితులు వ్యవహరించేవారు. వారిస్నేహాన్ని చూసి కాలానికి కన్ను కుట్టిందేమో..వారిని ఒక్కటిగానే మృత్యు ఒడికి చేర్చింది. రోడ్డు ప్రమాదం రూపంలో ఇద్దరు స్నేహితులను మృత్యువు కబళించింది. ఈసంఘటనతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందిన సంఘటన వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండలం మొరంగపల్లి గ్రామ సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బంట్వారం మండలం రొంపల్లి గ్రామానికి చెందిన బైకాని నరేష్(24), మంగలి మనోజ్‌కుమార్(22)లు ఇద్దరూ ప్రాణ స్నేహితులుగా ఉండేవారు. వీరు సోమవారం రాత్రి హైదరాబాద్ వెళ్తున్నామని కుటుంబసభ్యులకు చెప్పి ఎపి11 ఎఎం2797 నెంబరుగల ద్విచక్ర వాహనంపై బయల్దేరారు. మోమిన్‌పేట్ మండలం మొరంగపల్లి గ్రామ సమీపంలోకి చేరుకోగా గుర్తు తెలియని వాహనం వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో నరేశ్, మనోజ్‌కుమార్‌లు అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని భోరున విలపించారు. మృతులు ఒకేగ్రామానికి చెందినవారు కావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మరణంలో కూడా స్నేహ బంధం విడిపోలేదంటూ కుటుంబ సభ్యులు రోదించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మోమిన్‌పేట్ ఎస్ఐ అరవింద్ తెలిపారు.

## ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటాం
### చీఫ్‌విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి



**పెద్దేముల్,మార్చి 25, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని ప్రభుత్వ చీఫ్‌విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన గొడుగు బసప్ప ప్రమాదవశాత్తు వెన్నెపూసలో గాయమై చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్చారు. ఈనేపథ్యంలో అవసరమైన చికిత్స కోసం చిఫ్‌విఫ్ మహేందర్‌రెడ్డి సిపార్సు చేయడంతో రూ. 2.50లక్షలు మంజూరు అయ్యాయి, మంగళవారం హైద్రాబాద్‌లోనినివాసంలో బసప్ప కుటుంబ సభ్యులకు ఎల్ఓసిని మహేందర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ బసప్పకు మెరుగైన వైద్యంఅందించాలని వైద్యులను ఆదేశించారు. ఆపదలో ఉన్న ప్రతిఒక్కరికి తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పరి కిరన్‌కుమార్,అశోక్‌రెడ్డి, మల్లేశం, అశోక్, గోపాల్, నవీన్‌కుమార్, కిష్టప్ప, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సాత్వికత పెంపొందించేదే ఆధ్యాత్మికత
### మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి....
### అయ్యప్ప ఆలయానికి రూ.5,01,116 విరాళం

**కొత్తూర్, మార్చి 25, ప్రభాతవార్త** :ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయం అందజేసి మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి భక్తిని చాటుకున్నారు. శ్రీశ్రీశ్రీ సతీష్ నాయర్ గురుస్వామి ఆశీస్సులతో అయ్యప్ప స్వామి మందిర పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం పురోగమిస్తున్న సందర్భంగా మంగళవారం కొత్తూర్ మండలం తాజా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి తనవంతు సహాయంగా రూ. 5,01,116 గురుస్వామి గిరీష్ నాయర్ స్వామికి విరాళాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆధ్యాత్మిక భావన పెంపొందించుకోవడం సమాజంలో సాత్వికతను, సమైక్యతను పెంపొందించేందుకు సహాయపడుతుందన్నారు. అయ్యప్పస్వామి ఆలయాభివృద్ధి కొరకు తాను ఎల్లప్పుడు తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ జిల్లా వైస్ చైర్మెన్ ఈట గణేష్, మామిడి యుగందర్‌రెడ్డి, చంద్రపాల్‌రెడ్డి, బి.లక్ష్మయ్య, శేఖర్‌రెడ్డి, హరిజీవన్, రవినాయక్, జయేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నరసింహారెడ్డి, పాపిరెడ్డి, చిర్రా రాజు, ఆశోక్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, కుమార్‌స్వామి, జట్ట కుమార్, రాజు, శ్రీరాములు, శంకర్‌నాయక్, దశరథనాయక్ తదితరులు ఉన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశావర్కర్ల రాస్తారోకో

**పాపన్నపేట, మార్చి 25, ప్రభాతవార్త:** న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆశావర్కర్లు మంగళవారం పాపన్నపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట మండుటెండల్లో రోడ్డెక్కి ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయమ ముందున్న రోడ్డుపై ఆశావర్కర్లు రాస్తారోకో చేయడంతో ఆటుగా వెళ్లే వాహనదారులు అవస్థలు పడాల్సి వచ్చింది. నెలకు రూ. 18 వేల వేతనాన్ని ఫిక్స్‌చేయాలని ఆశావర్కర్లు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు సుమలత, సునీత, శోభ, దుర్గ, సుశీల, నవనీత, సక్కుబాయి, దివ్య, భాగ్యలక్ష్మి, కవిత, సబిత తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టుకు నిరసనగా రోడ్డెక్కిన ఆశ వర్కర్లు

**మునిపల్లి, మార్చి 25, ప్రభాతవార్త:** సమస్యల పరిష్కారానికి చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్న తమను అక్రమంగా అరెస్టు చేసిందుకు నిరసనగా మంగళవారం ఆశ వర్కర్లు మండల పరిషత్ కార్యాలయం ఎదుట రెడ్డెక్కి ప్లకార్డులు చేతబూని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు రమేష్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సోమవారం చలో హైదరాబాద్‌కు వెళుతున్న ఆశవర్కర్లను అరెస్టు చేయడం తగునా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని వీడనిది ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశాల నాయకురాలు పద్మ, సునీత, పావని, మంజుల, రాణి, జరీనమ్మ, లలిత,రోశమ్మ, పుణ్యమ్మ, జయసుధ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాతో సంబంధం లేకున్నా అరెస్ట్ ఎందుకు చేశారు ?

**పాపన్నపేట, మార్చి 25, ప్రభాతవార్త:** ధర్నాతో సంబంధం లేకున్నా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం ఏమిటని తెలంగాణ స్వతంత్ర యూనియన్ జిల్లా అధ్యక్షుడు సాయాగౌడ్, నాయకులు పరమాత్మ, కిష్టయ్య, సాయిలు, సుధాకర్, వెంకటేశం, దుర్గయ్య, నర్సింలు, విఠల్, నాగయ్యలు ప్రశ్నించారు.మంగళవారం వారు మాట్లాడుతూ తమకు ప్రభుత్వం అనుకూలంగా ఉన్నందున ధర్నాకు తమకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.

## నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి
### -రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి

**సదాశివపేట, మార్చి 25, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన ఆకాల వర్షాలకు, వడగండ్ల వానలకు రైతులు సాగుచేసుకుంటున్న పంటలు నీటి పాలయ్యాయని,పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మూడు రోజులపాటు కురిసిన వర్షాలతో జిల్లాలోని జహీరాబాద్, న్యాల్‌కల్, ఝరాసంగం, జోగిపేట, సదాశివపేట, కొండాపూర్ తదితర ప్రాంతాల్లో రైతులు సాగు చేసిన జొన్న, మొక్కజొన్న, మామిడి పంటలు నేలరాలడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని లోనయ్యారని గుర్తు చేశారు. జిల్లాలో పంటలు నష్టపోయినా వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని విష్ణువర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

**జహీరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని డిడిగి, గోవింద్‌పూర్ గ్రామాల్లో రూ. 25లక్షల ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పథకం నిధులతో సిసిరోడ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పి.నరసింహ రెడ్డి భూమి పూజ నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారంచుట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ అక్బర్ హుస్సేన్, డిడిగి గ్రామ అధ్యక్షుడు సోమశేఖర్, ఏఎంసి డైరెక్టర్ మల్లారెడ్డి, సురేష్, సామెల్, శ్రీనివాస్, డిడిగి పంచాయతీ కార్యదర్శి రమ్య, గోవింద్‌పూర్ అధ్యక్షుడు జుబేరపటేల్, ఇమామ్‌పటేల్, గ్రామ అధ్యక్షుడు భూమ్‌రెడ్డి, అంజయ్య, వీరన్న, గోపాల్, గౌసొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాలయం ఐదవ వార్షికోత్సవం
### -మాధవానంద సరస్వతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

**కొల్చారం, మార్చి 25 ప్రభాతవార్త:** మాధవానంద సరస్వతి ఆధ్వర్యం లో కొల్చారం గ్రామంలోని స్థానిక శివాలయంలో మంగళవారం ఆయల ఐదవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంద లీటర్ల ఆవు పాలతో శివలింగానికి అభిషేకం నిర్వహించారు. అనంతరం లక్ష తమలపాకుల చేత ఆంజనేయ స్వామికి అర్చన నిర్వహించారు. ఈ సందర్భంగా 1000 వడలను తయారుచేసి వివిధ విగ్రహాలకు నైవేద్యంగా సమర్పించారు. భక్తులకు అన్నదానం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివాలయ ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు సంఘమిత్ర యువజన సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ప్రాంగణం ఆధ్యాత్మిక

# మూడుచింతలపల్లిలో సిఎం చిత్రపటాలకు పాలాబిషేకం



జిల్లా కాంగ్రెస్ నాయకులు కె.కృష్ణారెడ్డి పాలాభిషేకం చేసిన దృశ్యం, పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

**శామీర్‌పేట, మార్చి 25, ప్రభాతవార్త:**శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని అలియాబాద్‌ను, మూడుచింతలపల్లి గ్రామాలను రెండు కొత్త మున్సిపాల్టీలు చేయటానికి అసెంబ్లీలో తీర్మాణం చేసినందుకు సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్‌లో,మూడుచింతలపల్లి మండల కేంద్రంలోనూ సిఎం చిత్రపటానికి పాలాభిషేకంను కాంగ్రెస్ నాయకులు చేసి స్వీట్స్ పంచుకున్నారు. అలియాబాద్‌లో జిల్లా కాంగ్రెస్ నాయకులు, గ్రామ మాజీ సర్పంచు కె.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలిభిషేకంను నాయకులు, కార్యకర్తలు చేయటం జరిగింది. జిల్లా కాంగ్రెస్ నాయకులు కె.కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లా ఇన్‌చార్జి మంత్రి డి.శ్రీధర్‌బాబు అసెంబ్లీలో అలియాబాద్‌ను కొత్తగా మున్సిపాల్టీని చేస్తున్నట్లు బిల్లు పెట్టటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలియాబాద్‌ను మున్సిపాల్టీ చేయటానికి కృషి చేసిన డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌లకు కె.కృష్ణారెడ్డి దన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మజీద్‌పూర్ మాజీ ఎంపిటిసి ఎస్.అశోక్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుంకి రమేశ్, అలియాబాద్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు యాదగిరి, బి.మల్లేశ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు టి.రాము, నాయకులు జి.నాగమల్లారెడ్డి, పి.అశోక్, ఎం.ప్రకాశ్‌గౌడ్, రాంచందర్‌రెడ్డి, పి.శ్రీనివాస్, టి.నర్సింగ్‌రావు, టి.శివ పలువురు నాయకులు పాల్గొన్నారు మూడుచింతలపల్లిని కొత్తగా మున్సిపాల్టీ చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తు మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మంగళవారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలో సిఎం చిత్రపటానికి మండలకాంగ్రెస్ అధ్యక్షులు,మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, మాజీ వైస్ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ బి.జగన్నాథం, మండల కాంగ్రెస్ నాయకులు డి.వెంకటేశ, కోశాధికారి వీరేశగుప్త, వైద్యనాథ్, నర్సింలు, లక్ష్మణ్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## గ్రామాల్లో మురుగు కాల్వల పరిశుభ్రం

**సిర్గాపూర్, మార్చి 25, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లోని మురుగు కాల్వల్లో పేరుకు పోయిన చెత్తాచెదారాన్ని అధికారులు పారిశుధ్య కార్మికులతో తొలగింపచేశారు. ఈనెల 19న పంచాయతీల్లో పడకేసిన ప్రగతి, పట్టించుకోని ప్రత్యేక అధికారులు, ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న ప్రజలు శీర్షికతో ప్రచురితమైన వార్తకు మండల అధికారులు స్పందించారు. మంగళవారం ఆయా గ్రామాల్లోని వీధులను పరిశుభ్రం చేయిండంతో పాటు మురుగకాల్వలను శుభ్రం చేయించారు. వాటర్‌ట్యాంక్ వద్ద పేరుకుపోయిన చెత్తచెదారాన్ని, మొలకెత్తిన పిచ్చి మొక్కలను తొలగింపచేయడంతో తండా వాసులు ఆనందం వ్యక్తం చేశారు. నెలకొకమారైనా పరిసరాలను, మురుగు కాల్వలను పరిశుభ్రం చేయించాలని, ఫలితంగా అనారోగ్యాలకు గురికాకుండా ఆరోగ్యంగా ఉండగలుగుతామని ప్రజలు అధికారులకు సూచిస్తున్నారు.

## ఆలయ వార్షికోత్సవంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు

**పాపన్నపేట, మార్చి 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తమ్మాయి పల్లిలో నిర్వహించిన మల్లన్నస్వామి ఆలయ వార్షికోత్సవంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు మల్లేష్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న బిజెపి నాయకులకు ఉత్సవ కమిటీ బాధ్యులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. కార్యక్రమం లో మాజీ అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, ఒబిసి జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, ప్రధాన కార్యదర్శి మెలన్‌రెడ్డి, మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, పాపన్నపేట మండల అధ్యక్షులు బీకొండ రాములు పాల్గొన్నారు.

## సంతానంపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

**సిర్గాపూర్, మార్చి 25, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ పరీక్షలు ముగిసి పోగా 10వ తరగతి పరీక్షలు త్వరలో ముగుస్తాయని, పరీక్షలు రాసిన తమ సంతానంపై తల్లిండ్రులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరంఉందని ఎస్ఐ వెంకట్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్ఐ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్‌కు ఎంత దూరం ఉంటే అంత అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు ఆడటం చట్టరీత్య నేరమని, ఆన్‌లైన్ గేమ్‌లు ఆడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని సూచించారు. ఆన్‌లైన్ గేమ్స్ ఆడి అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటూ కుటుంబ సభ్యులను ఆగం చేయవద్దని యువతకు సూచించారు. తమ వ్యక్తిగత సమాచారాన్ని, బ్యాంక్, ఆదార్‌కార్డు లాంటి వివరాలను గుర్తు తెలియని వారికి ఇవ్వకూడదని హెచ్చరించారు.

## నల్లపోచమ్మ ఆలయానికి పూర్వ విద్యార్థుల విరాళం

**మనూర్, మార్చి 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోరంచ గ్రామంలో కొలువున్న శ్రీ నల్లపోచమ్మ ఆలయానికి రంగులు (పేయింటింగ్) కొరకు 2012-13 విద్యాసంవత్సంలో విద్యను అందుకున్న పూర్వ విద్యా ర్థులు మంగళవారం రూ.10,100 ఆలయానికి విరాళంగా అందచేశారు. అర్చకులు సిద్దయ్యస్వామి వేద మంత్రాలు వల్లిస్తుండగా పూర్వ విద్యార్థులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి సిద్దయ్యస్వామి, శేఖర్‌లకు విరాళం అందచేశారు. ఇదిలా ఉండగా జగద్గిరిగుట్ట, భూదేవి హిల్స్ కాలనీ అధ్యక్షులు పి.విఠల్ ఆలయానికి 2 వేల రూపాయలను విరాళంగా అందచేశారు. విరాళం అందచేసిన దాతలకు ఆల అర్చకులు సిద్దయ్యస్వామి ఆశీర్వచనాలు చేసి తీర్ధ ప్రసాదాలు అందచేశారు.

## వరి పంటను పరిశీలించిన ఏడీఏ, ఏవో

**కొల్చారం, మార్చి 25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వరిగుంతం గ్రామ శివారులోని వరి పంటలను మంగళవారం కౌడిపల్లి వ్యవసాయ సంచాలకులు పుణ్యవతి, మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మొగి పురుగు ఆశించడం వల్ల వరిలో తెల్ల కంకులు గమనించడం జరిగింది. దీని నివారణకు చిరు పొట్ట దశలో క్లోరంత్రానిప్రోల్ 60 ఎంఎల్/ఎకరానికి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి, రైతులు తదితరులు ఉన్నారు.

## ఆటలు మానసికోల్లాసానికి దోహదం
### -హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుజయ్‌పాల్

**సదాశివపేట, మార్చి 25, ప్రభాతవార్త:** ఆటలు మానసిక ఉల్లాసానికి, మెదస్సును పదును పెట్టడానికి దోహదపడతాయని హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి సుజయ్‌పాల్ అన్నారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ లో నిర్వహించిన చెస్ నాకౌట్ పోటీల్లో సదాశివపేట పట్టణానికి చెందిన కిష్టపురం రామరాజు ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతికి ఎంపిక కాగా ప్రధాన న్యాయమూర్తి సుజయ్‌పాల్ బహుమతిని అందచేసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి సుజయ్‌పాల్ మాట్లాడుతూ యువత మొబైల్ మత్తులో నుంచి బయటపడాలని, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని సూచించారు. శారీరక ధృఢత్వానికి క్రీడలు దోహద పడ తాయని, అందుకు క్రీడలపై యువత ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. చెస్ ఏకాగ్రతపై పట్టు సాధించే ఆట అని న్యాయమూర్తి సుజయ్‌పాల్ గుర్తు చేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**పెద్దశంకరంపేట, మార్చి 25 ప్రభాతవార్త:** లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను నారాయణ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన మహమ్మద్ ఇస్మాయిల్‌కు మంజూరైన 60 వేల రూపాయల చెక్కును, మండల పరిధిలోని జుకల్ గ్రామానికి చెందిన సంగయ్యకు మంజూరైన 33 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో యువ నాయకురాలు శ్రేయరెడ్డి, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, నాయకులు సురేష్ గౌడ్, రమేష్, దత్తు, వెంకట్ రెడ్డి, యాదుల్, నర్సింలు, శంకర్ గౌడ్ ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మర్కుక్, మార్చి 25 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన కుమ్మరి బాల్‌నర్సు గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట చెక్కల నర్సింలు, కుమ్మరి పోచయ్య, కొట్టాల మహేష్ తదితరులు వున్నారు.

## నూతన పంచాంగం ఆవిష్కరణ

**పెద్దశంకరంపేట, మార్చి 25 ప్రభాతవార్త:** విశ్వావసు నూతన సంవత్సరం పంచాంగాన్ని మంగళవారం బ్రాహ్మణ సమాజం సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. స్థానిక శివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలోబ్రాహ్మణ సమాజంసేవాసంస్థఅధ్యక్షులు రామచంద్రచారి, మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కృష్ణశర్మ, నారాయణ ఖేడ్ నియోజకవర్గ అధ్యక్షులు కిషన్ రావు దేశ్‌పాండే, ప్రధాన కార్యదర్శి రాజేశ్వరరావు, ఉమ్మడి జిల్లా అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్రశేఖర్‌శర్మ ఆవిష్కరించారు. ఉగాదినుంచి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వారు ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో సభ్యులు సంతోష్ శర్మ, గిరిధర్ శర్మ, నాగరాజు శర్మ, రామాచారి, ఫణిందర్, రాము, అనంతరాజు శర్మ, నరసింహ రావు ఉన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజం

**మెదక్ అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ పేర్కొన్నారు. డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ గణపతి పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా మంగళవారంజిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ టెంపుల్ గార్డెన్స్ ప్యాలెస్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసి పదవీ విరమణ పొందినా గణపతిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు అకాడెమిక్ పాటాలే కాకుండా జీవిత పాటాలు కూడా నేర్పించారని కొనియాడారు. విధి నిర్వహణలో చాలా గుర్తింపు తెచ్చుకుని అంకిత భవంతో పని చేశారని తెలిపారు. పదవీ విరమణ పొందుతున్న ప్రతి ఒక్కరూ పదవీ విరమణ తరువాత జీవితాన్ని ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు .

# గళమైనా... బలమైనా... ఇద్దరూ ఇద్దరే..



**షాద్‌నగర్ రూరల్, మార్చి 25, (ప్రభాత వార్త)** : గతంలో ఎంతో మంది ఎమ్మెల్యేలు వచ్చారు... కానీ క్రమం తప్పకుండా అసెంబ్లీలో తమ గళం వినిపించిన సందర్భాలు తక్కువే... అలాగే ఎమ్మెల్సీల విషయానికొస్తే ఇక్కడి నుంచి ప్రాతినిథ్యమే తొలిసారి... అయినా సరే శాసన మండలిలో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి తనదైన శైలిలో నియోజకవర్గ సమస్యల మీద సర్కారులను దులుపుతున్నాడు. అదేవిధంగా మొదటి సారి అసెంబ్లీలో అడుగుపెట్టిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమస్యలపై క్రమం తప్పకుండా ప్రస్తావిస్తున్నారు. పాలనలో అనతి కాలంలోనే తమదైన ముద్రవేసిన ఈ నాయకులు ఇద్దరూ ఇద్దరే అన్న రీతిలో దూసుకున్నారు... ఒక్కసారి వీరిద్దరి గురించి వివరంగా చెప్పుకుంటే...

**అదిరిందయ్యా వీర్లపల్లి...**

అనిపించేలా సమస్యలపై ప్రస్తావిస్తున్నారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌తో పాటు, పది శాతం రుణమాఫీని కూడా పూర్తిచేసి సంపూర్ణంగా రైతులకు సహకరించవలసిన అవసరాన్ని, నియోజకవర్గంలో గ్రామీణ రహదారుల అవశ్యకతను, చటాన్‌పల్లి వై వంతెన నిర్మాణపు అవసరాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి ఆయా పనులను ఒక అడుగు ముందుకు వేయించారు. అంతేకాకుండా బీసీ బిల్లు, లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ల విషయంలో ప్రతిపక్షాలు గొడవలు చేసినప్పుడు వారికి కౌంటర్లు వేయడంలోనూ వీర్లపల్లి ముందున్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో కూడా పలుమార్లు అసెంబ్లీ సమస్యలను ప్రస్తావించి నిధులు సేకరించిన ఆయన అదే ఊపుతో కొనసాగుతుండటంతో నియోజకవర్గ వ్యాప్తంగా నేతలు, కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపుతున్న అంశం.

షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా బాధ్యతలు తీసుకున్న మొట్టమొదటి వ్యక్తి నాగర్‌కుంట నవీన్‌రెడ్డి. తీసుకున్న బాధ్యతలతో మౌనంగా ఉండకుండా శాసనమండలిలో ఎప్పటికప్పుడు నియోజకవర్గ సమస్యలను ప్రస్తావిస్తూ ముందుకు సాగుతుండటం విశేషం. ఇటీవల సమావేశాల్లో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ప్రకటించడం మాత్రమే కాదు. అందుకు తగిన నిధులను వెంటనే మంజూరు చేయాలని శాసన మండలిలో డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఎప్పుడు చేపడతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సర్పంచులు, కాంట్రాక్టర్లు చేపట్టిన ప్రగతి పనులకు సంబంధించిన బిల్లులు రాక వారు పడుతున్న ఇబ్బందులను సభ దృష్టికి తీసుకెళ్లి వారికి వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు. బడ్జెట్లో కేటాయించిన నిధులతో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సంబంధించిన నిధులు పెట్టలేదని, దీనితో హామీలు ఎలా అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా శాసనమండలి ఆవరణలో తోటి బీఆర్ఎస్ ఎమ్మెల్సీలతో కలిసి అధికార పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ వినూత్న నిరసనలు చేపట్టారు.

ఇలాఏదో ఒక అంశాన్ని తీసుకొని ఆయన ప్రస్తావిస్తుండటంతో నియోజకవర్గానికి ప్రగతి ఆశలు పెరుగుతున్నాయి.

ఒకవైపు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిరంతరం మంత్రులను కలుస్తూ నియోజకవర్గ సమస్యలు వారికి తెలియజేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా, అసెంబ్లీలలో కూడా వీటిని చర్చిస్తుండడంతో షాద్‌నగర్ ప్రగతి ద్వారాలు తెరుచుకుంటున్నాయి. మరో వైపు ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి ప్రగతి పనుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా తనదైన శైలిలో ఎప్పటికప్పుడు సమస్యలను ప్రస్తావిస్తుండడంతో పరిష్కారాల్లో వేగం పుంజుకునే అవకాశం కల్పిస్తుంది. ఇద్దరూ పాలనాపరంగా ప్రత్యర్థులే అయినప్పటికి నియోజకవర్గ అభివృద్ధి విషయంలో నువ్వా నేనా అన్న రీతిలో ముందుకు సాగుతుండటంతో నియోజకవర్గంలో ఆశించిన అభివృద్ధి జరుగుతుందన్న ఆశ ప్రజల్లో కనిపిస్తుండడం గమనార్హం.

## ఘనంగా జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమం



ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్,డిసిసి అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ నర్సింలుయాదవ్, రాష్ట్ర హాజ్‌కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్, తదితరుల దృశ్యం

**శామీర్‌పేట, మార్చి 25, ప్రభాతవార్త:**శామీర్‌పేటలోని జామా మజీద్‌లో మంగళవారం సాయంత్రం ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగ జరిగింది. మండల కేంద్రమైన శామీర్‌పేటలోని జామా మజీద్‌లో రంజాన్ ఉపవాసాలను పురస్కరించుకుని ఇఫ్తార్ విందు కార్యక్రమం, ఆ తరువాత మజీద్‌లో ప్రార్ధనలు చేశారు. దీనిలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, పేట్‌బషీరాబాద్ ఎసిపి కె.రాములు, శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, ఎస్ఐలు హారిక, పర్శరామ్, ధశరథ, రాష్ట్ర హాజ్‌కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఆర్టీఎ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, శామీర్‌పేట మాజీ సర్పంచు బి.కిశోర్‌యాదవ్, మాజీ ఎంపిటిసి డి.సాయిబాబు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, వి.అశోక్, వి.నర్సింహ్మారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎస్.మోహన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ, ఎండి అఫ్జల్‌ఖాన్, నజామ్, షర్ఫుద్దీన్, సమ్మద్దీన్, చాంద్‌పాష, ఎండి యూసుఫ్, పలువురు ముస్లీం సోదరులు, బిజెపి నాయకులు బి.శివ, మరి కొందరు, పలువురు హిందు, ముస్లీం సోదరులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నీరు కలుషితం చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలి
### -ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం

**జహీరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్తూర్(బి) గ్రామ శివారులోని నారింజ ప్రాజెక్టు కలుషితం చేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం డిమాండ్ చేశారు. మంగళవారం నారింజ ప్రాజెక్టును నరోత్తం పరిశీలించి మాట్లా దుతూ ప్రాజెక్టు కట్టినప్పుడు 3వేల ఎకరాల ఆయకట్టుగా నిర్ధారించారని, ప్రభుత్వం అలసత్వం మూలంగా కాలువలు బాగాలేనందున ఆయకట్టుకు నీరందడం లేదని ప్రాజెక్టులో నీటి నిలువల వల్ల చుట్టు ప్రక్కల 12 గ్రామాలలో భూగర్బజాలలు పెరిగాయన్నారు. అల్లానా కర్మాగార వ్యర్థ జలాలు, పురపాలక డ్రైనేజీ నీరు నారింజలోకి విడుదల చేస్తుండటంతో నారింజ నీరు కలుషితం అయిందని, ప్రాజెక్టులోని నీటిని పశువులు సైతం సేవిండం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మంజీర నీరు కలుషితానికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులో పూడిక తీసి ప్రాజెక్టు లోతును పెంచి నీటి నిలువను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని నరోత్తం డిమాండ్ చేశారు.

## విఠల్‌రెడ్డిని పరామర్శించిన నరోత్తం

**న్యాల్‌కల్, మార్చి 25, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నేత విఠల్‌రెడ్డి సతీమణి అనారోగ్యానికిగురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుసుకున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం మంగళ వారం ఖలీల్‌పూర్‌లోని విఠల్‌రెడ్డి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్య లను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బాల్‌రాజ్, నాయకులు రాంరెడ్డి, వీరారెడ్డి,పూర్ణచందర్, అంజయ్య, ధన్‌రాజ్, చెంగల్ జైపాల్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## 74 మందికి చెక్కులు అందచేసిన కాంగ్రెస్ నేతలు

**పుల్‌కల్, మార్చి 25, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 74 మంది లబ్దిదారులకు మంగళవారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లన్నగారి దుర్గారెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి పంపిణీచేశారు. 66 మందికి కళ్యాణలక్ష్మి, 8 మందికి షాదీముబారక్ చెక్కులను అందచేసినట్లు దుర్గారెడ్డి పేర్కొన్నారు. కార్య క్రమంలో తహసీల్దార్ కృష్ణ, డిసిసిబి మాజీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, నాయ కులు గోవర్ధన్, లక్ష్మారెడ్డి, బోయిని శ్రీనివాస్, కమాల్‌రెడ్డి, దిగోల దుర్గయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్‌కుమార్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు ఇమ్రాన్, సీడీఆర్ యువసేన అధ్యక్షులు గాండ్ల విక్రమ్ పాల్గొన్నారు.

### ఏటీఎంలో డబ్బులు తీసివ్వమని సాయం కోరితే
## డెబిట్ కార్డు మార్చేసి నగదు కాజేత

**మెదక్ అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త:** ఏటీఎంలో డబ్బులు తీసి వ్వమని సాయం కోరితే ఇద్దరు దుండగులు డెబిట్ కార్డు మార్చేసి నగదు కాజేశారు. ఈ ఘటన మంగళవారం మెదక్ పట్టణంలో జరిగింది. ఓ వ్యక్తి స్థానిక యూనియన్ బ్యాంక్ ఏటీఎంలో డబ్బులు డ్రా చేసేందుకు వచ్చాడు. అక్కడ ఉన్న ఇద్దరు దుండగులు తాము తీసిస్తామని నమ్మించి ఏటీఎంలో కార్డు పెట్టారు. పిన్ నంబర్ అడిగి ఎంటర్ చేశారు. ఈ మిషన్లో క్యాష్ రావడం లేదని చెప్పి కార్డ్‌మార్చి దానిని పోలిన ఇంకో కార్డ్ ఇచ్చి వెళ్లి పోయారు. అయితే కొద్దిసేపటి తర్వాత రూ.25 వేలు డెబిట్ అయినట్లు కార్డుదారుడికి మెసేజ్ వచ్చింది. దీంతో ఇంతకుముందు ఆ ఇద్దరు దుండగులు తన కార్డు మార్చి వేరేచోట క్యాష్ డ్రా చేసినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీసీటీవీ ఫుటేజీని పరిశీలించి దుండగుల ఫొటోలను రిలీజ్ చేశారు. వారి ఆచూకీ తెలిస్తే 8712657913 నంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, నిందితులను పట్టించిన వారికి రివార్డ్ అందజేస్తామని ప్రకటించారు.

## ఉపాధి కూలీ మృతి

**ఝరాసంగం, మార్చి 25, ప్రభాతవార్త:** ఉపాధి హామీ పథకంలో పనులు చేసి ఇంటికి తిరిగి వెళుతున్న ఉపాధి హామి కూలీ మృతి చెందిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని కుప్పనగర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... గ్రామానికి చెందిన చాంద్‌బీ గ్రామంలోని కూలీలతో కలిసి ఉపాధి పనులు ముగించు కుని ఇంటికి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందడంతో విషయాన్ని తోటి కూలీలు మండల అభివృద్ధి అధికారి సుధాకర్, ఏపిఓ రాజ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి స్వప్నలకు ఫోన్‌లో సమాచారం అందించగా వారు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతి చెందిన చాంద్ బీకి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## రంజాన్ కిట్లు పంపిణీ

**సదాశివపేట, మార్చి 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్లూరులో రంజాన్ పండగను పురస్కరించుకుని మంగళవారం సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి ముస్లింలకు రంజాన్ కిట్లను పంపిణి చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండగను ప్రతి ఒక్కరు ఆనందోత్సవాలతో సంతోషంగా జరుపుకోవాలన్న సదుద్దేశంతో రంజాన్‌కిట్లను పంపిణి చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు షబ్బీర్, నైజాం,చోటు, బిఆర్ఎస్ నాయకులు సత్యం, రవి, సుందర్, పాండు, దశరథ్ తదితరులు ఉన్నారు.

## ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతం

**మనోహరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త:** మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన మల్టీ స్పెషాలిటీ ఉచిత ఆరోగ్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. తూఫ్రాన్ విఎస్‌టి సీనియర్ మేనేజర్ కిషోర్ కుమార్, కంపెనీ అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ గోపికృష్ణలు ఇండియన్ రెడ్‌క్రాస్ ప్రతినిధులతో కలిసి ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య బృందంలో ఐశ్వర్యారెడ్డి, రోనిత్‌రెడ్డి, డాక్టర్ తేజస్వారి, కే.అమూల్యరెడ్డి, శ్రేయ సింగ్, రమాదేవి, షాదిన్ మహాదీన్, లిఖిత, సుమానియాతో పాటు పలువురు డాక్టర్లు ఉన్నారు. వైద్య శిబిరంలో సుమారు 300 వందల మందికి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో మనోహరాబాద్ ఎంపీడీవో కృష్ణమూర్తి, మెదక్ జిల్లా చైర్మన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర సభ్యులు సింగం శ్రీనివాసరావు, కార్యదర్శి టి.సుభాష్ చంద్రబోస్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, కోశాధికారి డి.జి. శ్రీనివాస శర్మ, మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు పి. దామోదర్ రావు, దేమే యాదగిరి, మద్దెల సత్యనారాయణ, మద్దెల రమేష్, వంగరి కైలాసం, సభ్యులు తోట శ్రీనివాస్ గుప్తా, వి. సతీష్ రావులతో పాటు గ్రామానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు

## తలకొండపల్లి యాదవ సంఘం కమిటీ ఎన్నిక



తలకొండపల్లి యాదవ సంఘం నూతన కమిటీ

**తలకొండపల్లి మ్చా 25,ప్రభాతవార్త;** తలకొండపల్లి మండలంలో యాదవ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యాదవ సంఘం కమిటీ అధ్యక్షులుగా గంగన మోని రవీందర్ యాదవ్ ఉపాధ్యక్షులుగా ఇటమోని మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా బిఎస్ఎన్ఎల్ మల్లేష్ యాదవ్, కమిటీ సభ్యులుగా వెంకటేష్ యాదవ్ బుర మోని శ్రీనివాస్ యాదవ్, బొజ్జం వెంకటేష్ యాదవ్ కటికల మహేష్,అంబికా యాదవ్‌లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కమిటీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గంగమోనిని రవీందర్ యాదవ్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగాయాదవసంఘం బలోపేతానికికృషిచేస్తానని,సమిష్టి నిర్ణయాలతో సంఘాన్ని ముందుకు తీసుకుపోనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## మర్పల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



.వినతి పత్రం చూపుతున్న నాయకులు

**మర్పల్లి మార్చి 25 ప్రభాతవార్త:**మర్పల్లి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలో డిగ్రి కాళాశాల లేకపోవడంతో ముఖ్యంగా బాలికలు ఉన్నత చదువులు చదవలేక పోతున్నారనిథమండల ప్రజలు అంటున్నారు. రవాణాసౌకర్యం లేకపోవడం దూరప్రాంతాలకు వెళ్లి చదవలేకపోతున్నారని అంటున్నారు. మండలంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తే బంటారం,కోటపల్లి కోహిర్,మండలా ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని కోరుతూ బంటారం కోటపల్లి మర్పల్లి మండలంలోని కళాశాల ఉపాధ్యాయులు ప్రజలు వినతులు ఇచ్చారు. సీనియర్ నాయకులు రాములుయాదవ్ స్పీకర్‌కు వినతిపత్రాలు అందించారు.

## అర్చక సమాజం అధ్యక్షుడిగా మూలమఠం అమర్‌నాథ్



**షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి 25 :** పట్టణంలోని బంగారు మైసమ్మ ఆలయంలో నిర్వహించిన వీర మహేశ్వర అర్చక సమాజం ఎన్నికలలో అధ్యక్షుడిగా మూలమఠం అమర్‌నాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా తరిణి మఠం కళ్యాణ్ స్వామి, కోశాధికారిగా మఠం ఆనంద్ కుమార్, ఉపాధ్యక్షులుగా మణి ప్రశాంత్ శాస్త్రి, మడుపతి శివానంద్ స్వామి, ప్రచార కార్యదర్శిగా సంగయ్య స్వామి, సహకార కార్యదర్శిగా జంగం సంగమేశ్వర స్వామి, ముఖ్య సలహాదారులుగా మఠం సంతోష్ శాస్త్రి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కొత్తపేట, కేశంపేట, మొగిలిగిద్ద, సర్దార్‌నగర్,చేగూరు, పాలమాకుల, ఫరూఖ్‌నగర్, షాద్‌నగర్, లేమామిడి, చౌదరిగూడ, మామిడిపల్లి గ్రామాలకు చెందిన అర్చకులు కార్యక్రమంలో పాల్గొని నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సత్కరించారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మూలమఠం అమర్‌నాథ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అర్చకులు తనను ఎన్నుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తనకు అందిన ఈ పదవిని చిత్తశుద్ధితో నిర్వహించి సక్రమంగా బాధ్యతలు నిర్వర్తిస్తానని తెలిపారు. తనని ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

## విఆర్వో అభ్యర్థులకు ఉచిత అవగాహన సదస్సు

**వికారాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** పట్టణంలోని ఏకేఆర్ స్టడీ సర్కిల్ లో వీఆర్వో(గ్రామ పాలన అధికారి) పోటీ పరీక్షల నిరుద్యోగ అభ్యర్థుల కోసం ఉచిత అవగాహన సదస్సును బుధ, గురువారాల్లో నిర్వహించనున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ బి.వి.రమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం త్వరలో చేపట్ట ఎన్న 10,954 జిపిఓ పోస్టులకు ఉచిత అవగాహన సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు వరంగల్ కు చెందిన ప్రముఖ పోటీ పరీక్షల నిపుణులు శైలేందర్ రెడ్డి హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని పోటీ పరీక్షలపై అవగాహన పెంచుకుని, ఈ అవకాశం సద్వినియోగం చుకోవాలని సూచించారు.

## న్యాయవాదులకు రక్షణ కల్పించాలి

**వికారాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** న్యాయం కోసం నిత్యం పోరాడే న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందని, న్యాయవాదులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. ఓ న్యాయవాది ని అతి దారుణంగా హత్య చేసిన ఘటనను నిరసిస్తూ వికారాబాద్ జిల్లా కోర్టు న్యాయవాద సంఘము అధ్యక్షులు అశోక్ కుమార్ అధ్వర్యంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు మంగళవారం విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యాయవాదుల పై దాడుల ు అరికట్టేందుకు ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల పరిరక్షణకు పటిష్ట మైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఇందులోభాగంగాన్యాయవాదులకు రక్షణ కల్పించేలా ప్రత్యేక చట్టాలు తేవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు గోవర్ధన్‌రెడ్డి, కమాల్‌రెడ్డి, నాగరాజు, శుభప్రద్‌పటేల్, రాజశేఖర్, రమేశ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆర్థిక నైపుణ్యతను సాధించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌బిఐ ఏజిఎం లక్ష్మీశ్రావ్య

**ఆర్థిక విద్యా రంగంలో విద్యార్దినులు రాణించాలి**
**ఆర్‌బిఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లక్ష్మీశ్రావ్య**

**కీసర,మార్చి25,ప్రభాతవార్త:**విద్యార్థులు ఆర్థిక నైపుణ్యతను సాధించాలని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లక్ష్మీశ్రావ్య అన్నారు.మంగళవారంఎస్ఎస్‌టి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కీసర ఆధ్వర్యంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని కీసర గ్రామంలోని మహాత్మా జ్యోతిరావుపూలే బిసిమహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఆర్థిక అక్ష్యరాస్యతతోపాటు విద్యా,ఉద్యోగ నైపుణ్యాలపై ఏర్పాటు చేసిన అవగాహనకార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఆర్థికవిద్యారంగంలో విద్యార్థులు రాణించి సైబర్ నేరాలకు గురి కాకుండా ప్రతి ఒక్కరిని చైతన్యవంతం చేసే దిశగా కృషి చేయాలన్నారు.దేశఆర్థికఅభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషించాలన్నారు.¯ సైబర్ మోసాల ద్వారా ఖాతాదారులు ఎక్కువగా నష్ట పోతున్నారని సైబర్ మోసగాళ్ల వలలో పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు.నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌పై ఫిర్యాదు చేయడం బ్యాంకుల నుండి కలిగిన అంతరాయానికి ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్ మేన్ పథకం కింద ఫైల్ చేయడానికి మార్గాలను దిశా నిర్దేశం చేశారు.బ్యాంకింగ్ రంగంలో గల ఉద్యోగ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్ష్యరాస్యతపై అవగాహనకలిగి ఉండి సమాజం చైతన్యానికి కృషి చేయాలని సూచించారు. డిజిటల్ అరెస్ట్ అంటూ ప్రజలను మోసగిస్తున్న చర్యలపై జాగ్రత్తలను చెప్పారు.రాష్ట్ర,కేంద్రప్రభుత్వ భీమా ఇన్యూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.సాధించే లక్ష్యాలను దిశగా ముందడుగు వేసి ఉన్నతంగా రాణించాలని కోరారు.ఇష్టమున్న రంగాన్ని ఎంచుకుని లక్ష్యాన్ని సాధించాలని కోరారు.ధైర్యంగా పరీక్షలను ఎదుర్కొని విజయం సాధించాలని కోరారు.అంతకుముందు విద్యార్థులు చీరలపై వేసిన డిజైన్లను పరిశీలించి అభినందించారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు డిస్టిక్ మేనేజర్ శివప్రసాద్,ప్రిన్సిపల్ వనజాత,వైస్ ప్రిన్సిపల్ గంగావతి, ఎస్ఎస్ టిసిఎఫ్ఎల్ జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్‌రావు,మండల కో ఆర్డినేటర్ విశ్వనాథ్, కౌన్సిలర్ ఉమామహేశ్వరి తతదితరులు పాల్గొన్నారు.

# కుష్టు రహిత రాష్ట్రమే లక్ష్యం : డాక్టర్ హేమంత్

**-బాధితులకు ఉచితంగా చికిత్స, మందులు**
**-సర్వే బృందానికి వ్యాధి నిర్మూలన కై సహకరించండి**



ఇంటింటి సర్వేలో పాల్గొన్నా స్థానిక వైద్యాదికారి హేమంత్

**బొంరాస్‌పేట్, మార్చి 25, ప్రభాతవార్త:** కుష్టు రహిత తెలంగాణే లక్ష్యంగా వ్యాధి కట్టడికి రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపడుతున్నదని వైద్యాధికారి హేమంత్ తెలిపారు. బాధితుల ు గుర్తించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ఈ నెల 17 నుండి 31వ తేదీ వరకు చేపట్టిన ఎల్‌సీడీసీ ఇంటింటా సర్వే లోభాగంగా మంగళవారం మండల కేంద్రం లో సర్వే బృందరభ్యులతో కల్సి సర్వేలో వైద్యాధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, 2027 వరకు కుష్టు రహిత దేశంగా భారత దేశాన్ని ఏర్పరచలన్నలక్ష్యంతో దేశ వ్యాప్తంగా వ్యాధి నిర్మూలన కై వైద్య ఆరోగ్య శాఖ లెప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్‌సీడీసీ) ఇంటింటి సర్వే ు చేపట్టిందని తెలిపారు. కుష్టు వ్యాధి గ్రస్తులు సమాజంలో తాము వివక్షతకు గురవుతామన్నా భావనతో చికిత్స కోసం ఆసుపత్రుల ు ఆశ్రయించడానికి సిగ్గు పడుతున్న కారణంగా వ్యాధి కట్టడి కై ప్రభుత్వమే ఇంటింటా సర్వే చేపట్టిందని సర్వే లక్ష్యాన్ని వైద్యాధికారి తెలియజేశారు. సాధారణంగా లెప్రే అనే బాక్టీరియా ద్వారా కుష్టు వ్యాధి సోకుతుందని వ్యాధి గ్రస్తులు దగ్గిన తుమ్మినా ఇతరులకువ్యాధి సోకే అవకాశం ఉందని ఆయన తెలిపారు.శరీరం పై లేత గోధుమ రంగు, ఎర్రటి, తెల్లని స్పర్శ లేని మచ్చలు, కాళ్ల చేతుల తిమ్మిర్లు చేతి పాదాల వేళ్ళు వంకరలుంటే వ్యాధి లక్షణాలుగా చెప్పవచ్చని వైద్యాధి కారి తెలిపారు. కుష్టు వ్యాధి రెండు రకాలుగా ఉంటుందనీ ఒకటి నుంచి ఐదు మచ్చ లుంటే పాసీ బ్యాసిల్లరీ (పిబి) గా గుర్తిస్తారని వీరికి ఆరు నెలల ుంచి తొమ్మిది నెలల వరకు చికిత్స ఉంటుందనీ ఆయన తెలిపారు. ఐదు కంటే ఎక్కువ మచ్చ లుంటే వారిని మల్టీ బ్యాసిల్లరీ (ఎంబి)గా గుర్తించి 12 నుంచి 15 నెలల పాటు బహుళ ఔషధాలతో ఉచిత చికిత్స అందించి పూర్తిగా వ్యాధిని నయం చేయవచ్చని వైద్యాధికారి తెలిపారు. ఇలాంటి లక్షణాలంటె బాదితులు సకాలంలో స్పందించి సర్వేకు వచ్చిన సర్వే బృందంకు తెలియజేసి వ్యాధి కట్టడి కై చికిత్స తీసుకోవాలని నిర్లక్ష్యం చేస్తే శాశ్వత అంగవైకల్యానికి గురై అవకాశముందని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పది ఆరోగ్య ఉప కేంద్రాలలో మండల వ్యాప్తంగా 9 వేల ఇండ్లలో చేపట్టిన ఒఅఆఅసర్వే లో 52 మంది ఆశ కార్యకర్తలు 10 మంది సూపర్ వైజర్‌లతో కూడిన సర్వే బృందం ఇంటింటి సర్వే లో పాల్గొంటున్నట్లు వైద్యాధికారి తెలిపారు. కుష్టు రహిత తెలంగాణ లక్ష్య సాధనే ద్యేయంగా వ్యాధి కట్టడి కై ప్రతి ఒక్కరూ సర్వే బృందం కు సహక రించాలని వైద్యాధికారి హేమంత్ కోరారు.

## ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడుగా శ్రావణ్ గుప్త



**మేడ్చల్,మార్చి25. ప్రభాతవార్త :** ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత అన్నారు. ఆర్యవైశ్య సంఘం మేడ్చల్ మండల, పట్టణ నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం పట్టణంలోని జెవిఆర్ ఫంక్షన్ లో నిర్వహించారుజ ఈ సందర్భంగా మేడ్చల్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన వీరమల్లు శ్రావణ్ గుప్త, మున్సిపాలిటీ అధ్యక్షుడిగా సఖిలం చంద్రమోళి గుప్త, మండల యువజన అధ్యక్షుడిగా బొమ్మ వెంకట్ గుప్త, మహిళ అధ్యక్షురాలిగా రాగం సంగీత గుప్తాలతో పాటు కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.¯హ ఆర్యవైశ్యులు వ్యాపారాలకే పరిమితం కాకుండా సామాజిక, రాజకీయాలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. నిరుపేద వైశ్య కుటుంబాలకు చేయూతనందిస్తామని ఆమె తెలిపారు. మేడ్చల్ పట్టణంలో వాసవి మాత ఆలయం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉగాది పంచాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్త, ప్రధాన కార్యదర్శి నాగేష్. మాజీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చందా నాగ భూషణం గుప్త, మేడ్చల్ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విధేయుడిని కోల్పోయాం

**ఇజ్రాయిల్ పార్థీవదేహంపై పార్టీ జెండా ఉంచిన నేతలు**

**మహేశ్వరం,మార్చి25 ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, న్యాయవాది ఎర్రబాపు ఇజ్రాయిల్‌ను కోల్పోవడం వక్తిగతంగా,పార్టీకి తీరని లోటని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుమ్మలూరు నివాసంలో ఆయన పార్థీవదేహానికి పూలమాలలు వేసి... కాంగ్రెస్ జెండా ఉంచి కేఎల్ఆర్ నివాళులర్పించారు. అనంతరం న్యాయవాది ఇజ్రాయిల్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణనాయక్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ, వైస్ చైర్మన్ సిహెచ్. యాదయ్య, సీనియర్ నాయకులు యాదయ్య, కాకి ఈశ్వర్, సత్యనారాయణ, భూపాల్ రెడ్డి, కుమార్, యాదయ్య,శివ,జంగయ్య, మల్లేష్, ప్రశాంత్‌రెడ్డి, నరసింహాచారి,ఏపూరినరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇజ్రాయిల్ పార్థీవదేహానికి నివాళులర్పించిన మంద కృష్ణ మాదిగ.న్యాయవాది ఇజ్రాయిల్ హత్యకు గురికావడం బాధాకరమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన మాదిగ న్యాయవాది ఇజ్రాయిల్ హత్యకు గురై మరణించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగఇజ్రాయిల్‌భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీరప్ప కామరావతి దేవాలయ ధ్వజ స్తంభానికి విరాళం

**మాడ్గుల,మార్చి25 ప్రభాతవార్త :** మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి గ్రామంలోని బీరప్ప కామరావతి దేవాలయాని లోని ధ్వజ స్థంభం ఏర్పాటుకు గ్రామ పంచాయితీ మాజీ కో ఆప్షన్ సభ్యులు,మౌనిక ట్రావెల్స్ అధినేత ఆకుతోట నరసింహ గుప్తా తన తండ్రి కీ"శే" ఆకుతోట శ్రీరాములు జ్ఞాపకార్థం ధ్వజ స్థంభం ఏర్పటు చెస్తున్నట్లు ఆయన తెలిపారు. ధ్వజ స్థభం విలువ రూపాయలు 180000/ విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ధైవకార్యక్రమంలు అలవాటు చేసుకోవాలని అన్నారు.

బడికి గుడికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. గత 15 సంవత్సరాలుగా ఆర్కపల్లి ఉన్నత పాఠశాలలో ఎన్నో సేవలందించామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలోబిజెపి రంగారెడ్డి జిలా కార్యదర్శి దండు శ్రీనివాస్‌గౌడ్,బండ రమేష్,బండ రామదాస్,పిప్పల యాదయ్య,కాసపర్వతాలు,నాగిళ్ల పర్వతాలు,అకుతోట జంగయ్యగుప్త తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న నరసింహా గుప్త

# భూనిర్వాసితుల అభిప్రాయం మేరకు నష్ట పరిహారం ఇవ్వాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి పి యాదయ్య**

**కందుకూరు,మార్చి25,ప్రభాతవార్త:** తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూసేకరణ ప్రజాభీష్టం మేరకు నిబందనలకు లోబడిజరగాలని ఈవిషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ఎర్కొన్నారు. సిపిఎం జిల్లా కమిటీ అద్వర్యంలో ఫార్మాసిటి భూబాదితుల కోసం రైతు చైతన్య కార్యక్రమాన్ని చేపట్టారు. కందుకూరు మండల పరిదిలోని అకులమైలారం, మీర్ఖాన్‌పేట, బేగరికంచ, ముచ్చర్ల, శాయిరెడ్డిగూడ ప్రగామాలలో జరిగిన జీపుజాత కార్యక్రమాన్ని జిల్లా పార్టీ కార్యదర్శి యాదయ్య జెండావూపి ప్రారంబించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు గతపాలకులకు నేటిపాలకులకు ఏమితేడాలేదన్నారు. అభివృద్ధిపేరుతో పేదల జీవనాదారంగా నిలిచిన భూములను నిబందనలకు విరుద్దంగా బలవంతంగా తీసుకుంటుందని పేదలనోట్లో మట్టి కొడుతున్నారన్నారు. ఇది అన్యాయమని గత బిఆర్ఎస్ పాలకులు ఈ విదానాలు అవలంబిస్తున్నారని మొసలి కన్నీరు కార్చిన నేటి అధికార కాంగ్రెస్ పార్టీ అనాడు కాకిగోల చేసిందని కాగ్రెస్ అధికారం లోకి వస్తే పేదలనుండి తీసుకున్న భూములను తిరిగి పేదలనే ఇస్తామని ప్రకటించి నేడు అధికారంలోకి వచ్చిన తరువాతప్రజలు ఇచ్చిన హామీలను మరిచిపోయిందని వాపోయారు. ఈ విషయాలను ప్రజలు గుర్తించాలని గతపాలకు చెప్పిన సమాదానాన్ని నేటిపాలకు చెప్పాలని పిలుపు నిచ్చారు. ఇప్పటికైనాప్రభుత్వం ప్రజల అవేదనను గుర్తించాలని ప్రజోపయోగ్యంకోసం భూసేకరణ కార్యక్రమాన్ని చేపడితే ముందు ప్రజాభిప్రాయ సేకరణచేయాలని వారి సమ్మతిమేరకు 2013 నిబందనలుపాటించాలని సాగుకు ఉపయోగంలేని భూములను తీసుకుని సాగుకు ఉపయోగం అయిన భూములను రైతులకు ఉండేలా చూడాలని భూసేకరణ సమయంలోరైతులనుండి తీసుకునే భూములకు మార్కెట్ దరప్రకారం డబ్బులు చెల్లించాలని లేదాభూమికి భూమి ప్రభుత్వం కొని ఇవ్వాలని కోరారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయాలనైన సిపియం పార్టీ నిరంతరం ప్రజలకు అండగా నిలుస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు డి రాంచందర్, కందుకూరు, యాచారం మండలాల పార్టీ కార్యదర్శులు బాలరాజ్, నర్సింహ్మా, శ్రీనివాస్, భూషన్, పోల్కం శ్రీరాములు, రావుల క్రిష్ణ,నరహరి, గండు నర్సింహ్మా, కాళిదాస్, శివయ్య, తోపాటుఅయా గ్రామాల రైతులు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో లేబర్ హెల్త్ క్యాంప్ నిర్వహణ



తలకొండపల్లిలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్న డాక్టర్ అఖిల్

**తలకొండపల్లి మార్చ్ 25,ప్రభాతవార్త;**
తలకొండపల్లి మండల కేంద్రంలో మంగళవారం నాడు లేబర్ హెల్తు క్యాంపును నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ పెరుమాళ్ళలలిత జోతయ్య ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కార్మికులకు అంబేద్కర్ గ్రామపంచాయతీ ఆవరణంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించార రూ. ఈ సందర్భంగా లలిత జ్యోత య మాట్లాడుతూ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్మికులతో పాటు నిరుపేదలకు ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా హెల్త్ క్యాంపు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఉప్పల వెంకటేష్ తనయుడు ఉప్పల అఖిల్ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు.

## నేడు నాగారంలో తై బజార్ వేలం

**ధారూరు,మార్చి 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగారం గ్రామ పంచాయతీ తైబజార్ వేలంపాట కార్యక్రమాన్ని బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించ నున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు ఉదయం 10గంటలకు రూ. వెయ్యి చెల్లించి పేర్ల ు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఎరు నమోదు చేసుకున్న వారు మాత్రమే వేలం పాట పాడేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ వేలం పాటలో ఎక్కువ ఎవరు పాడితే వారికి తైబజార్లు ఇవ్వడం జరుగుతుందని, తై బజార్‌లో ఎక్కువగా పాడిన వారు డబ్బులు అప్పుడే చెల్లించాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

## మజీదు నిర్మాణం పనులు ప్రారంభం

కందుకూరు, మార్చి25, ప్రభాతవార్త: మతాలు భాషలు వేరైనా ప్రజలంతా ఒక్కటే అన్న విదంగా కలిసి ఉండాలనిబాచుపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం బాచుపల్లి గ్రామంలో మసీదు నిర్మానం పనులను ప్రారంబించి అయన మాట్లాడారు. భారతదేశం అన్ని మతాలకు నిలయంగా ఉంటుందని ఏమతంవారైన భారతదేశం మనదిగాబావించాలని భరతమాత బిడ్డగా జీవించాలని పిలుపు నిచ్చారు. బాచుపల్లి గ్రామంలో సర్వమతాలు సమానంగా జీవనం సాగించడం జరుగుతుందని ఈ సాంప్రదాయం ఇకముందు కొనసాగుతుందని గ్రామంలో ముస్లీం సోదరులు మసీదు నిర్మిచుకోవడం అనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలొ యండి రషీద్, యండి మదార్‌సాబ్, యండి జహంగీర్, తోపాటు గ్రామస్తులు శ్రీశైలం, చెన్నయ్య, తామస్‌రెడ్డి, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సోదర భావాన్ని పెంపొందించేవి ఇఫ్తార్ విందులు



**కడ్తాల్, మార్చి 25, ప్రభాత వార్త :** సోదర భావాన్ని పెంపొందించేవి ఇఫ్తార్ విందులు, అని అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంబీఏ గార్డెన్ లో వైస్ ఎంపీపీ ఆనంద్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ సాయి చంద్ రజిని పాల్గొన్నారు.ఈ సం దర్బంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షను ఆచరించే ముస్లింలకు ఇచ్చే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. అంతకు ముందు మజీద్ ఇమామ్ మోలానా జహీరుద్దీన్ ఆధ్వర్యంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి దసరత్ నాయక్. మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబల పరమేష్. మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ. రహుఫ్, హైమద్ జాన్ని, జంగిర్ అలీ, లయక్ అలీ, జావేద్. ఇర్షాద్. దాసు. ముస్లిం నాయకులు పాల్గొన్నారు

## ఆలయ నిర్మాణానికి రూ.5,01,116 విరాళం



**నందిగామ, మార్చి, 25ప్రభాతవార్త:**నందిగామ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయ అభివృద్ధి కోసం దాతల నుండి విరాళాల వెల్లువ కొనసాగుతూనే ఉంది. మంగళవారం కొత్తూరు మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి రూ.5,01,116 లను గురు స్వామి గిరీషన్ నాయర్ కు విరాళంగా అందజేశారు. అలాగే ప్రముఖ పారిశ్రామికవేత్త, కార్పెట్ పరిశ్రమ యజమాని రాంపల్ సేట్ రూ.1,01,116 ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, షాపూర్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య, సిద్దాపూర్ శేఖర్ రెడ్డి,ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జిల్లెల్ల బాల్ రెడ్డి, మాజీ సర్పంచులు జిల్లెల్ల వెంకట్ రెడ్డి, కొమ్ము కృష్ణ, వంకాయల రామన్న, మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, జిల్లెల్ల దామోదర్ రెడ్డి, స్వాములు లక్ష్మయ్య యాదవ్, బి జంగయ్య గౌడ్, బి సుదర్శన్ గౌడ్, ఎదిరే శ్రీకాంత్ గౌడ్, సుబ్బు, బి లింగం గౌడ్ ,జంగారి రాములు, గడ్డల యాదగిరి న్నారు.

## గురుకుల్‌ను అభివృద్ధి చేయాలని పూర్వవిద్యార్థుల లేఖలు

**ఘట్‌కేసర్,మార్చి 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లోని గురుకుల్ విద్యాలయానికి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని పూర్వవిద్యార్థి సార శ్రీనివాస్‌గౌడ్ సీఎం, మంత్రులు, ఆయా పార్టీల శాసనసభాపక్ష నేతలకు ఉత్తరాలను రాశారు. ఘట్‌కేసర్ గురుకుల్ విద్యాలయ అభివృద్ధి కోసం చేపట్టిన ఉత్తరాల ఉద్యమం మంగళవారంతో 48వ రోజుకు చేరింది. ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ ్వర్యంలో గురుకుల్ పూర్వవిద్యార్థులు సీఎం, మంత్రులకు గురుకుల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని నిత్యం ఉత్తరాలను వేస్తున్నారు. ఈమేరకు పూర్వవిద్యార్థి సార చిన్న శ్రీనివాస్‌గౌడ్ ఘట్‌కేసర్ తపాలాకార్యాలయంలో ఉత్తరాలను స్పీడ్ పోస్ట్ ద్వారా పంపించారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు చింతల యాదయ్య, పూర్వవిద్యార్థులు కంది ప్రేమ్‌కుమార్, కొత్తకొండ వెంకటేశ్, అబ్బాస్‌అలీ, గాజుల వీరేందర్, శివరాత్రి సురేశ్, మానుక కుమార్, శ్రీనివాస్, అక్తర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండుగగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం



స్వామివారిని దర్శించుకుంటున్న బిజెపి నాయకులు

**శంషాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:**
శంషాబాద్ మున్సిపాలిటీలోని కుమ్మరిబస్తీలో శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం 10వ వార్షికోత్సవవేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈవేడుకలలో శ్రీలక్ష్మీనరసింహస్వామివారి పూజాకార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్రఅధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్, బిజెపి రంగారెడ్డిజిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అంజన్ కుమార్‌గౌడ్, బిజెపి సీనియర్ నాయకుడు కోనమోల దేవేందర్, కొలన్ ప్రదీప్‌రెడ్డి, బిజెవైఎం రంగారెడ్డిజిల్లా ఉపాధ్యక్షుడు బాత్కు శ్రీనివాస్ యాదవ్, గోవర్ధన్‌రెడ్డి, వేమారెడ్డి, జగ్జీవన్‌రెడ్డి, బిజెపి ఓబిసిమోర్చా జిల్లా కార్యదర్శి రాహుల్, బిజెవైఎం మున్సిపల్ ఉపాధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, కుమ్మరి మహేష్, కుమ్మరి చిన్న, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



సమావేశంలో మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

**మర్పల్లి, మార్చి 25, ప్రభాతవార్త:**
అకాలవర్షం, వడగండ్లవానతో పంటలునష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కృషిచేస్తామని మర్పల్లి మార్కెట్‌చైర్మన్ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మర్పల్లి మండలంలోని మల్లికార్జునగిరిలో మంగళవారం వ్యవసాయ అధికారులతో కలిసి పంటనష్టాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మల్లికార్జునగిరిలో ఉల్లిగడ్డ, మొక్కజొన్న, జొన్న, మామిడి, పంటలు సుమారు 100 ఎకరాలలో పంటనష్టం జరిగిందన్నారు. బిల్‌కల్ గ్రామాల్లో పంటనష్టం జరిగిందన్నారు. పంటనష్టం వివరాలను స్పీకర్ ప్రసాద్‌కుమార్ దృష్టికితీసుకుపోయి రైతులకు మేలుజరిగేవిధంగా కృషి చేస్తామన్నారు. ఈసమావేశంలో ఎవో శ్రీకాంత్, నాయకులు రాములు యాదవ్, మార్కెట్ ఉపాధ్యక్షులు మల్లేష్‌యాదవ్,పి.అశోక్,సురేష్, కృష్ణారెడ్డి,మల్లేశం,దారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కొలతల ప్రకారం పనులు చేయాలి



ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

**జిల్లేడుచౌదరిగూడ, మార్చి 25, ప్రభాతవార్త:**
ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు కొలతల ప్రకారం పనులు చేయాలని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లేడుచౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో చేపడుతున్న ఉపాధిహామీపనులను ఆయనతనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన ఉపాధిహామీకూలీలతో మాట్లాడుతూ వారికికావాల్సిన సౌకర్యాలు, జాగ్రతలు ముఖ్యంగా వేసవికాలంలోతీసుకోవాల్సిన జాగ్రతల గురించి తెలియజేశారు. అలాగే ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరఫరా, మెడికల్ కిట్టు పనిప్రదేశంలో తప్పనిసరిగా ఉండాలని అన్నారు. అనంతరం అవెన్యూ ప్లాంటేషన్‌కు నీరుపట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఈసి లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, టెక్నికల్ అసిస్టెంట్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

## డిసిపి రాజేష్‌ను కలిసిన తొండుపల్లినేతలు




డిసిపికి ట్రాఫిక్ సమస్యలను వివరిస్తున్న పారేపల్లి శ్రీనివాస్‌గౌడ్

**శంషాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:**
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని శంషాబాద్ డిసిపి రాజేష్‌ను తొండుపల్లి నాయకులు మంగళవారం కలిసి శాలువా,పూలమాలలతో సన్మానించారు. తొండుపల్లినాయకుడు పారేపల్లి శ్రీనివాస్‌గౌడ్ తొండుపల్లి కిషన్‌గూడా వద్ద జాతీయ రహదారిపై ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలను డిసిపి రాజేష్‌కు వివరించారు. ప్రతిరోజు గంటల తరబడి ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నా ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడంలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.అదేవిధంగా అవుటర్‌రింగ్‌రోడ్ టోల్గేట్‌వద్ద విపరీతంగా ట్రాఫిక్ జామ్ అవుతుండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నదని అన్నారు. నేషనల్ హైవేపై ట్రాఫిక్‌సమస్యను పరిష్కరించి తోడుపల్లి కిషన్‌గూడా గ్రామస్థులు రోడ్డును అటు,ఇటు దాటేవిధంగా సౌకర్యంకల్పించాలని కోరారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపినట్లు వివరించారు.

## కుదురుమళ్ల పాఠశాలను తనిఖీచేసిన ఎంఈఓ



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎంఈఓ

**దుద్యాల్, మార్చి 25, ప్రభాతవార్త:**
మండల విద్యాధికారి ఉదయం 7.45 గంటలకు స్థానిక ఎంపిపిఎస్ కుదురుమళ్ల పాఠశాల ను ఆకస్మికంగా తనఖీచేసి పాఠశాల పనితీరుపై ఆరా తీశారు. పాఠశాలరికార్డ్స్ పరిశీలించి ఎండిఎం విషయంలో జాగ్రత్త వహించి మె నూప్రకారం ఆహారపదార్థాలు తప్పకుండా పిల్లలకు ఇవ్వాలని ఆదేశిం చారు. ముఖ్యంగా పరిశుభ్రత పాటించాలని తెలిపారు. తరువాత ఎఫ్1 ఎఫ్2 ఎఫ్3 ఎఫ్4 ఎస్1 ఇతరపరీక్షల్లో మార్క్స్ ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని తెలిపారు.

# ఇకపై అర్బన్‌జిల్లాగా మేడ్చల్ మల్కాజ్‌గిరి




మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం భవనం, పట్టణజిల్లాగా ఏర్పడే అవకాశం ఉన్న వైనం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి**
**శామీర్‌పేట, మార్చి 25, ప్రభాతవార్త:**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో మిగిలిన 34 గ్రామపంచాయతీలు ఇక పట్టణప్రాంతంగా (మున్సిపాల్టీల్లోకి)మారబోతున్నాయి. రాష్ట్రప్రభుత్వం కొత్త మున్సిపాల్టీల ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మానం చేయటంతో ఇక మేడ్చల్‌జిల్లాలోని జిల్లాపరిషత్, మండలపరిషత్‌లు, గ్రామపంచాయతీ కార్యాలయాలు అంటూ లేకుండాపోనున్నట్లు చెప్పవచ్చు. జిల్లాలోని ఓఆర్‌ఆర్ శివారు గ్రామపంచాయతీలు (28) అన్నీ కూడా సమీపమున్సిపాల్టీలో గత ఏడాదిలోనే విలీనంజరిగిన సంగతితెలిసిందే.దీంతో కీసర,ఘట్‌కేసర్ మండలపరిషత్‌లు, ఆయామండలాల్లోని గ్రామపంచాయతీలు అన్నీకూడా సమీపమున్సిపాల్టీలో విలీనంచేస్తూ ప్రభుత్వం చర్యలుతీసుకున్న సంగతి తెలిసిందే. ఇక జిల్లాలో మిగిలిన 34గ్రామ పంచాయతీలు కూడా జిల్లాకు మరో మూడు కొత్త మున్సిపాల్టీల ఏర్పాటుకు ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయటంతో కొత్తమున్సిపాల్టీల పరిధిలోకి మిగిలిన 34గ్రామపంచాయతీలు మున్సిపల్‌పరిధిలోకి వెళుతున్నాయి. మిగిలిన గ్రామపంచాయతీలు మున్సిపాల్టీల పరిధిలో ఉండనున్నందున జిల్లాలో మిగిలిన శామీర్‌పేట, మూడుచింతలపల్లి, మేడ్చల్ మండలపరిషత్‌లు కూడా కనుమరుగు కానున్నట్లు చెప్పవచ్చు. గత కొన్నినెలల కిందటనే ఇప్పటివరకు ఒక జిల్లాపరిషత్, 5మండలపరిషత్‌లు, 62గ్రామ పంచాయతీలు కొనసాగినసంగతి తెలిసిందే.అయితే మేడ్చల్‌జిల్లాలో కొత్తగామూడుమున్సిపాల్టీలుశామీర్‌పేటమండలంలో అలియాబాద్ మున్సిపాల్టీగా, మూడుచింతలపల్లి మండలంలో మూడుచింతలపల్లి మున్సిపాల్టీగా, మేడ్చల్‌మండలంలో ఎల్లంపేట్ మున్సిపాల్టీగా చేయటానికి రాష్ట్రప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయటంతో ఇక జిల్లా పూర్తిస్థాయిలో మేడ్చల్-మల్కాజ్‌గిరిజిల్లా పట్టణప్రాంతంగామిగలనుంది. రాష్ట్రవ్యాప్తంగా 79గ్రామ పంచాయతీలతో వివిధజిల్లాల్లో కొత్త మున్సిపాల్టీల ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మానం చేయటంతో ఇక మేడ్చల్‌జిల్లా పట్టణప్రాంతంగా మారనున్నట్లుచెప్పవచ్చు.కొత్తజిల్లాలఏర్పాటునుంచి మేడ్చల్-మల్కాజ్‌గిరిజిల్లాకొంతభాగం గ్రామీణప్రాంతంగా,మరికొంతభాగం పట్టణప్రాంతంగా కొనసాగుతూ ఉన్నసంగతి తెలిసిందే. ఇకముందు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పట్టణప్రాంతం అర్బన్‌జిల్లాగామారనున్నట్లు స్పష్టం అవుతుంది.ఈవిషయం ఇలా ఉండగా నగరశివారులో ఉన్న జిల్లాపరిధిలోని 13మున్సిపాల్టీలుండగా వీటినికూడా రానున్న ఎన్నికలవరకు ఈమున్సిపాల్టీలను జిహెచ్‌ఎంసిలో విలీనంచేయవచ్చని తెలుస్తుంది. ఈవిషయంకూడా రాజకీయప్రతినిధుల నుంచి జిల్లాసంబంధిత అధికారుల ద్వారాకూడా జిల్లావ్యాప్తంగా జోరుగా ప్రచారం జరుగుతూంది. జిల్లాలోని గ్రామపంచాయతీలు అన్నీ మున్సిపాల్టీల పరిధిలోకి వెళుతున్నందున జిల్లాలో ఈవిషయం చర్చనీయాంశంగామారింది.రాజకీయంగాకూడా ఈ విషయం దుమారం లేపుతోంది. గ్రామాలు పూర్తిగా గ్రామీణప్రాంతాలుగా ఉన్నవాటిని మున్సిపాల్టీలను చేయనున్నందున చర్చలుకూడా విభిన్నంగా కొనసాగుతున్నాయి.

# మత సామరస్యానికి ప్రతీక షాద్‌నగర్

**-షాద్‌నగర్ ఏసిపి ఎన్‌సిహెచ్ రంగస్వామి**




శాంతి సమావేశానికి హాజరైన ప్రజలు, నాయకులు

**షాద్‌నగర్, మార్చి 25, ప్రభాతవార్త:**
సామరస్యానికి ప్రతీక షాద్‌నగర్ ప్రాంతమని, ఇక్కడ అందరు కలిసిమెలసి పండగలను విశేషంగా జరుపుకోవడం సంతోషకరమని షాద్‌నగర్ డివిజన్ అసిస్టెంట్‌కమిషనర్ ఆఫ్ పోలీస్(ఏసిపి) ఎన్‌సిహెచ్ రంగస్వామి అన్నారు. మంగళవారం బుగ్గారెడ్డి గార్డెన్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో శాంతికమిటీ సమావేశాన్ని పట్టణ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా ఏసిపి ఎన్‌సిహెచ్ రంగస్వామి హాజరయ్యారు. అదేవిధంగా ఈసమావేశంలో మున్సిపల్ కమిషనర్ సునీత, ఆయా రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య, సీనియర్ నాయకులు, న్యాయవాది చెంది మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మైనార్టీనేత జమ్రుద్‌ఖాన్, ముస్లిం మైనార్టీయువత అష్రఫ్, పసుపుల ప్రశాంత్, అసద్ ముక్తార్‌అలీ, ముబీన్‌గోరి, అబ్దుల్‌జామీ, మాజీ కౌన్సిలర్ సర్వర్ పాష, సీనియర్ జర్నలిస్టు మొయిజుద్దీన్, శాకీర్, రబ్బాని, సయ్యద్ మసూద్‌అలీ, మన్సూర్, బీరప్ప, సురేష్, సాహెబ్, ఈన్యూస్ హర్షద్, పటేల్‌రోడ్డు యూసుఫ్, చోట అద్దు, కాలేద్‌కాన్, ఇర్ఫాన్, భాస్కర్, మైదున్ మున్నా, రాజు, వీర్లపల్లి అన్వర్, గౌస్‌జానీ,డీలర్‌గౌస్,అసద్,వీర్లపల్లి మహబూబ్, సైఫ్, మోల్‌సాబ్, మహ్మద్ షకీర్, అలీ అజ్జు, డాక్టర్ ఇర్ఫాన్, ఎండి ఈసా, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు వక్తలు రంజాన్, ఉగాది పర్వదినాల నిర్వహణపై అనేక సూచనలు,సలహాలు ఇచ్చారు. ఈసందర్భంగా ఏసిపి రంగస్వామి మాట్లాడుతూ ఈప్రాంతంలో హిందు-ముస్లింలు ఎంతో ఆప్యాయంగా ఉంటారని, స్నేహపూర్వక వాతావరణం నెలకొని ఉంటుందని అభినందించారు. పండగలసమయంలో ఇరువర్గాలనాయకులు ఒకరినొకరు గౌరవించుకుంటూ ఆయాకార్యక్రమాల్లో సంఘీభావంగా కలుసుకొని ఈప్రాంత గౌరవాన్ని మరింత ఇనుమడింప చేస్తారని, ఇది ఎంతోమంచి విషయమని ఏసిపి రంగస్వామి వివరించారు. రంజాన్, ఉగాది పండగల సందర్భంగా పోలీస్‌శాఖ తరుపున తమ సహాయసహకారాలు ప్రజలకు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ఇరువర్గాల పెద్దలు, ప్రముఖులు, ప్రజలు పోలీసుశాఖకు ఎంతో సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తమవంతు సహకారం అందిస్తామని ఏసిపి రంగస్వామి తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక సిఐ విజయ్‌కుమార్, డిటెక్టివ్‌ఇన్‌స్పెక్టర్, కొందుర్గు, చౌదరిగూడ,కేశంపేట మండలాలకుచెందిన పోలీసుశాఖ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

# ఆక్సిజన్ పార్కుకు మున్సిపాలిటీ తాళం

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 25, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్‌లో ఆక్సిజన్ పార్కుతో పాటు మున్సిపల్ వార్డు ఆఫీస్‌కు మున్సిపల్ అధికారులు మంగళవారం తాళాలువేశారు. సంస్కృతి టౌన్‌షిప్‌లో అసోసియేషన్ ఎన్నికల అనంతరం కాలనీవాసులు ఎన్నికల ఫలితాలతో రెండు వర్గాలుగా విడిపోవడంతో రోజుకొక వివాదం చోటుచేసుకుంటుంది. ఈకార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడిగా బి. హరిప్రసాద్‌రావు ఎన్నికకాగా మిగతాకార్యవర్గం,మరోవర్గంసభ్యులు ఎన్నిక కావడం ఎన్నికలఫలితాలు రీకౌంటింగ్‌చేయడంతో అధ్యక్షుడి ఎన్నిక మరోవర్గం నాయకుడు భరత్ గెలుపొందినట్లు తేలడంతో ఇరువర్గాలమధ్యన పోరు తారాస్థాయికి చేరుకుంది. దీంతో కాలనీలో సమస్యలు పేరుకుపోయాయి. దీంతో ఓ వర్గంసభ్యులు కాలనీవాసులు కలిసి సమావేశం ఏర్పాటుచేసి అసోసియేషన్‌కు తిరిగి ఎన్నికలు నిర్వహించాలనే డిమాండ్ వెలుగులోకి వచ్చింది. ఈక్రమంలో ఓవర్గానికి వత్తాసుపలుకుతున్న మున్సిపల్ అధికారులు తమకు సంబంధించిన మున్సిపల్ కార్యాలయానికి,పార్కుకు తాళంవేసినట్లు తెలుస్తుంది. అసోసియేషన్ సభ్యుల మధ్యన గొడవలు ఎన్ని ఉన్నా ప్రజలు సంచరించే పార్కు గేటుకు తాళంవేసి ఎవరూవెళ్లకుండా అడ్డుపడటం, మున్సిపల్‌వార్డు కార్యాలయానికి తాళంవేయడం ఎంతవరకు సమజంసమని కాలనీవాసులు వాపోతున్నారు. ప్రజలకు సేవలు అందించాల్సిన మున్సిపల్ అధికారులు అది ప్రజలది కాదు స్వంత ఆస్తి అన్నట్లు పార్కుకు తాళం వేయడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.




ఆక్సిజన్ పార్కుకు తాళంవేసిన మున్సిపల్ అధికారులు

## మాదాసి, మాదారి కురువల సమస్యలు శాసనమండలిలో ప్రస్తావిస్తా

**-ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి**



ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

**షాద్‌నగర్, మార్చి 25, ప్రభాతవార్త:**
మాదాసి, మాదారి కురువల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావిస్తానని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డిని మాదాసి కురువ, మాదారి కురువల తాలుకా అధ్యక్షుడు సింధం విఠలయ్య ఆధ్వర్యంలో పలువురు నాయకులు కలుసుకొని తమసమస్యలను వివరించారు. ఉమ్మడి జిల్లాలో అనేక ప్రాంతాలతోపాటు మరికొన్నిప్రాంతాల్లో మాదాసి, మాదారి కురువలకు ఎస్సీ ధృవీకరణపత్రాలను అధికారులు జారీచేశారని, షాద్‌నగర్ నియోజకవర్గంలో మాత్రమే సర్టిఫికెట్లు జారీచేయడం లేదని ఈసందర్భంగా ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ప్రస్తుతప్రభుత్వంలో ఎమ్మెల్సీ శంకర్ తదితరులు హామీ ఇచ్చినప్పటికీ కూడా ఇప్పటికీ తమసమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి స్పందిస్తూ మీ సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కోరె రాజు, తాలుకా ప్రధాన కార్యదర్శి బండ కుమార్, మీడియా కన్వీనర్ మండల బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సి కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌గా..



ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న నాయకులు

**మాడ్గుల, మార్చి 25, ప్రభాతవార్త:**
మాడ్గుల మండలకేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని 30పడకల కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌గా స్థాయిపెంచుతూ ఇటీవలే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. సిహెచ్‌సి భవన నిర్మాణానికి యంత్ర సామాగ్రి కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం 12కోట్ల 70లక్షల రూపాయల నిధులు మంజూరుచేయడం పట్ల ఆమన్‌గల్లు మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ భట్టు కిషన్‌రెడ్డి హర్షణీయమని అన్నారు. ఈమేరకు మాడ్గుల పిహెచ్‌సిని 30 పడకల సిహెచ్‌సిగా స్థాయిపెంపుకు కృషిచేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నిధులు మంజూరుచేసిన రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్యారోగ్యశాఖామాత్యులు దామోదర రాజనర్సింహాకు మాడ్గుల మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు ఇఫ్తార్ విందు

**షాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:**
మండలంలోని మీరాపూర్ దర్గాలో మైనార్టీలకు మంగళవారం సాయంత్రం ఇఫ్తార్‌విందును ఏర్పాటుచేశారు. రంజాన్‌మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలనుచేపట్టిన ముస్లింలు సాయంత్రసమయంలో ఫలహారాలను ఆరగించారు. ఈకార్యక్రమంలో పలువురు మైనార్టీలు పాల్గొన్నారు.

## మానవ అక్రమరవాణాపై అవగాహన

**-ఎస్సై అబ్దుల్ గఫార్**



అక్రమరవాణాపై అవగాహన కల్పిస్తున్న స్థానిక ఎస్సై అబ్దుల్ గఫార్

**కోట్‌పల్లి, మార్చి 25, ప్రభాతవార్త:**
మానవ అక్రమరవాణా నివారించే అంశంపై డ్వాక్రా మహిళాసంఘ సభ్యులందరికీ అవగాహన ఎంతోముఖ్యమని స్థానికఎస్సై అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం కోట్‌పల్లి మండలకేంద్రంలోనిర్వహించిన డ్వాక్రా మహిళాసంఘ సభ్యులకు అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. మహిళలు, చిన్నపిల్లలను అక్రమరవాణాచేసి బొంబాయి, కలకత్తావంటి పట్టణాలలో పాటు ఇతరదేశాలకు విక్రయిస్తున్నారన్నారు. తద్వారా వారు దుర్భర జీవితం గడుపుతున్నారన్నారు. అతినిరుపేద, బలహీనవర్గాలకు చెందిన వారినిగుర్తించి వారిబలహీనతలను ఆసరాగా చేసుకొని అక్రమరవాణాకు పాల్పడుతున్నారన్నారు. ఈ అంశాలపై ప్రతి ఒక్క మహిళాసంఘ సభ్యురాలికి అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రత్యేక సమావేశాలు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తుందన్నారు. ఏఐ వంటి టెక్నాలజీ ద్వారా మహిళల ఫోటోలను, వీడియోలను మార్ఫింగ్ చేసి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని తద్వారా వారిని అక్రమరవాణా చేస్తున్నారన్నారు. ఐకెపి, సిసిలు గ్రామసమైఖ్యల పాలకవర్గ సభ్యులు ప్రతి ఒక్క సభ్యురాలికి దీనిపై అవగాహన కల్పించాలని, గ్రామస్థాయిలో కూడా ప్రత్యేకసమావేశాలు నిర్వహించాలన్నారు. ఈమేరకు అన్నిగ్రామసంఘాల్లో, చిన్నసంఘాల్లో తీర్మానాలు చేయాలని సూచించారు. అనంతరం ఏపియం శివయ్య మాట్లాడుతూ, భౌతిక కిడ్నాప్‌లరూపంలోనే కాకుండా సైబర్‌రూపంలో కూడా మహిళలపై దాడులు జరుగుతున్నాయన్నారు. ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్‌ల ద్వారా మహిళలతో మాటలు కలిపి వారిని వక్రమార్గంలోకి పయనించేలా చేస్తున్నారని వీటిపట్ల అవగాహన కల్పించి మహిళలను అప్రమత్తంచేయాలని రాష్ట్రప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఐకెపిద్వారా చేపట్టిందన్నారు. ఎలాంటి సైబర్‌నేరాలు జరిగినా, బెదిరింపులకు పాల్పడినా, వారిపై 1930, సైబర్‌క్రైమ్ కాల్‌సెంటర్‌కు ఫోన్‌చేసి సహాయం పొందాలని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు నిర్మల, సిసిలు గణేష్, హన్మంత్‌రెడ్డి, సునీత, అంబుజ, బ్యాంకు మేనేజరు, జిషాన్, తదితరులు పాల్గొన్నారు.

## లింగారెడ్డిగూడలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం




ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకబృందం

**షాద్‌నగర్‌రూరల్, మార్చి 25, ప్రభాతవార్త:**
షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1 వాలంటీర్లు మంగళవారం ఫరూఖ్‌నగర్ మండలపరిధిలోని లింగారెడ్డిగూడలో ప్రత్యేకశిబిరాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్.జానారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమం గ్రామంలోని పురవీధులవెంట ర్యాలీగావెళ్లి ప్రజలకు పరిశుభ్రత, పరిసరాలశుభ్రత, మూఢనమ్మకాలు, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత, పరిసరాలుపరిశుభ్రంగా ఉంటేనే మనంఆరోగ్యంగా ఉంటామని అన్నారు. 5రోజులపాటు నిర్వహించే ఈకార్యక్రమాల్లోభాగంగా మొదటిరోజు లింగారెడ్డిగూడగ్రామంలో నిర్వహించామని వారుతెలిపారు. ఈకార్యక్రమంలో సుమారు 100మంది విద్యార్థులు, ఎస్ఎస్ఎస్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామివారి సేనాధిపతి ఉత్సవం

**-స్వామివారికి ప్రత్యేక పూజలతో ఊరేగింపు**



స్వామివారి సేనాధిపతి ఉత్సవ ఊరేగింపు దృశ్యం

**కొడంగల్, మార్చి 25, ప్రభాతవార్త:**
రెండవతిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర బ్రహ్మోత్స వాల్లోభాగంగా స్వామివారి ఊరేగింపుతో ప్రత్యేకపూజలు నిర్వహించారు. మంగళవారం బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకుర్పాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో స్వామివారి సర్వ సైన్యాధ్యక్షుడైన విష్వక్సేనుణ్ణి సర్వాంగసుందరంగా అలంకరించి విశేషసమర్పణచేసి అనంతరం తిరుమల తిరుపతి ఆలయ అర్చకులు శ్రీబాలాజీబృందం ఆధ్వర్యంలో స్వామివారి ఊరేగింపుతో ఆర్టీసిబస్టాండ్ వెనుకభాగంలో పారువేటమంటపానికి ఊరేగింపు కొనసాగింది. అక్కడే ఉన్నపుట్టకు పండితులు ప్రత్యేకపూజలు నిర్వహించి సేనాధిపతి ఉత్సవం, మత్స్యగ్రహణం, అంకురార్పణ గావించారు. సేనాధిపతి ఉత్సవాలకు పట్టణంతోపాటు పరిసర గ్రామాలను తరలివచ్చిన ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికృపకుపాత్రులయ్యారు. 10రోజులపాటు ప్రత్యేకకార్యక్రమాలతో కన్నులపండువగాజరిగే ఉత్సవాలకువివిధప్రాంతాలనుంచి తరలివస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లుచేస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు.కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## 96మందికి హెచ్ఐవి పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

**దుద్యాల్, మార్చి 25, ప్రభాతవార్త:**
దుద్యాల మండలకేంద్రంలో నిర్వహించిన హెచ్ఐవి టెస్టుల్లో భాగంగా గ్రామంలోని 96మందికి హెచ్ఐవి టెస్టులు చేశారు. తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిసిబ్బంది అయిన జ్యోతి, బిందులు అవుట్రిచ్ వర్కర్స్ ప్రజలకు హెచ్ఐవి టెస్టులు నిర్వహించారు. గ్రామపంచాయతీ దగ్గర హెచ్ఐవి టెస్టులునిర్వహించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ, గ్రామంలోని ప్రజలకు ఎవరికైనా హెచ్ఐవి ఉందా అనేకోణంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు, వైద్యశాఖ ఆదేశాల మేరకు ఈపరీక్షలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 96మందిలో ఎవరికీకూడా హెచ్ఐవి పాజిటివ్ రాలేదని తెలిపారు. ఈకార్యక్రమంలో దుద్యాలడాక్టర్ విద్య, పంచాయతీ సెక్రెటరీ సత్యనారాయణ స్థానికనాయకులు ఆశావర్కర్లు స్వాతి పాల్గొన్నారు.